జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php



bahujan bazaar
మీరు కోరుకున్న పుస్తకాలు / ప్రొడక్ట్స్ మీ ఇంటికి వద్దకే చేర్చే ఆన్లైన్ షాపింగ్
To Order Visit : www.bahujanbazaar.in
Contact No. : 8886022523



సంపుటి 16 సంచిక 132 విశాఖపట్నం గురువారం 04 జనవరి 2024 8 పేజీలు వెల : 5.00


# దళారులు లేరు.. దత్తపుత్రులు లేరు!

## ఆలోచించండి.. అప్రమత్తంగా ఉండండి



ఒకటే రాష్ట్రం
ఒక్కరే సీఎం



- లంచాలు లేవు, వివక్ష లేదు
- పేదలకు మంచి చేయడమే మీబిడ్డ లక్ష్యం
- కిలో బంగారం అంటారు
- బెంజి కారు ఇస్తామంటారు
- ఇక దోచుకుంటారు.. పంచుకుంటారు
- పొత్తులు, జిత్తులు, కుట్రలు, కుతంత్రాలే
- నేను ఎవర్నీ నమ్మను..
- కాకినాడ వైఎస్సార్ పెన్షన్ కానుక సభలో సీఎం జగన్

కాకినాడ: రాజకీయాల కోసం కుటుంబాలనూ చీలుస్తారని.. కొత్త పొత్తులు పెట్టుకుంటారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విపక్షాలపై ఫైర్ అయ్యారు. కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముందు నగరంలో రూ. 94కోట్లతో నిర్మించిన పలు అభివృద్ధి పనులను వర్చువల్ విధానం ద్వారా జగన్ ప్రారంభించారు. ఆ తర్వాత బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు హయాంలో పెన్షన్ తీసుకోవాలంటే (మిగతా 2లో..)

## సుప్రీంలో అమరావతి కేసుల విచారణ ఏప్రిల్‌కు వాయిదా



న్యూఢిల్లీ, జనవరి 3: అమరావతి కేసుల విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది. ఏప్రిల్‌లో సుదీర్ఘంగా వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటామని సుప్రీం ధర్మాసనం తేల్చిచెప్పింది. అమరావతే రాజధాని అంటూ గతంలో ఏపీ హైకోర్టు తీర్పు ఇవ్వగా.. ఆ తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంలో విచారణకు రాగా.. జస్టిస్ ఖన్నా, జస్టిస్ దత్త ధర్మాసనం కేసును విచారించింది. మూడు రాజధానుల చట్టాలను ఉపసంహరించుకున్నా.. హైకోర్టు తీర్పు ఇవ్వడం సమంజసం కాదని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి వాదించారు. ఈ కేసులో ఇంకా లిఖితపూర్వక అఫిడవిట్‌లు దాఖలు చేయడం పూర్తి కాలేదని రైతుల తరపున న్యాయవాది దేవదత్ కామత్ వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న సుప్రీం కోర్టు నాలుగు వారాల్లోగా అఫిడవిట్లు, కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణను సుప్రీం కోర్టు ఏప్రిల్‌కు వాయిదా వేసింది.

# ప్రత్యేక హెూదా అంశాన్ని ఎన్నికల్లో వాడుకుని వదిలేస్తున్నారు

## ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు.




హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి): ప్రత్యేక హెూదా కోసం అవసరమైతే కేంద్రం మెడలు వంచుతాము అని మాటలు చెపుతున్నారే తప్ప కార్యాచరణ అమలు చేయడానికి ఒక్క పార్టీ కూడా కృషి చేయట్లేదని ఆల్ తెలుగు ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కటికల శివ భాగ్యారావు అన్నారు. ప్రత్యేక హెూదా అన్న హామీని ప్రతీ పార్టీ అధికారంలోకి రావడానికి వాడుకుంటున్నారే తప్ప అధికారంలోకి వచ్చాక కనీస ప్రయత్నం కూడా చేయట్లేదని అన్నారు. ప్రజలకు బహిరంగంగా ఇచ్చిన హామీ విషయంలోనే ఇలా ఉంటే ప్రజా సమస్యల విషయంలో ఇప్పుడున్న పార్టీలు ఏం పోరాటం చేస్తాయని ఆయన ప్రశ్నించారు. అందుకే తాము నూతన పార్టీతో అణగారిన వర్గాలకు రాజ్యాధికారం దక్కాలని, బీసీ ని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా ఆల్ తెలుగు ప్రజాపార్టీ ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన హామీలు, పోలవరం ప్రాజెక్ట్, రైల్వే జోన్ ఒకటి కాదు ఇలా ఎన్నో చుక్క వాగ్దానాలు చేశారని ఏ ఒక్కటీ నెరవేర్చింది లేదని, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి ప్రతిపక్షం, అధికార పక్షానికి మద్దత్తు తెలిపిన ఏకైక రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే అని ఆయన ఆవేదన చెందారు. అయినా కూడా ఇప్పటి వరకు అధికారంలో ఉన్న రెండు పార్టీలు ఒక్కటంటే ఒక్కటి కూడా (మిగతా 2లో..)

# నేడు కేసీఆర్ తో సీఎం జగన్ భేటీ



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేడు హైదరాబాద్ కు రానున్నారు. నేడు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ను కలిసి పరామర్శించనున్నారు. కేసీఆర్ మాదవశాత్తు జారిపడి తుంటి ఎముకకు బలమైన గాయం కావడంతో సోమాజిగూడలోని యశోద ఆస్పత్రిలో తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స చేశారు. అయితే కేసీఆర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సందర్భంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు పలువురు రాజకీయ పార్టీల నాయకులు కేసీఆర్ ను పరామర్శించారు. అయితే ఏపీ సీఎం జగన్ నేడు కేసీఆర్ ను పరామర్శించనున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో కరోనా కలకలం..



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో కరోనా కొత్త వేరియంట్ చాప కింద నీరులా విస్తరిస్తోంది. దేశవ్యాప్తంగా వేలల్లో కేసులు ఉంటే, ఏపీ, తెలంగాణలో వందల సంఖ్యలో కొవిడ్ కేసులు ఉన్నాయి. వాతావరణ మార్పుల తో చాలా మందిలో కరోనా లక్షణాలు. కనిపిస్తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా దాదాపు వంద వరకు కరోనా కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ పరిధిలోనే 60 వరకు యాక్టివ్ కేసులు ఉన్నాయి. జాగ్రత్తలు పాటించకపోతే ప్రమాదం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక ఏపీ వ్యాప్తంగా కూడా కరోనా కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా కరోనా కేసులు 152కి చేరుకున్నాయి. విశాఖలో కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. ఒక్క విశాఖలోనే 25 కేసులు నమోదయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. మాస్కులు మస్ట్ అని చెబుతున్నారు. కరోనా వ్యాప్తిపై హైదరాబాద్ గాంధీ సూపరింటెండెంట్ రాజారావు కీలక సూచనలు చేశారు. %జీచీ%1 వేరియంట్ ప్రమాదం కాకపోయినా జాగ్రత్తలు తప్పనిసరి అంటున్నారు. కరోనా కొత్త వేరియెంట్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, ఊపిరితిత్తుల సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్న వారు ఎక్కువ జాగ్రత్తగా ఉండాలని రాజారావు చెబుతున్నారు. భారత్‌లో కొవిడ్ జేఎన్-1 ఉపరకం కేసులు ఇప్పటివరకు 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో బయటపడ్డాయి. అత్యధికంగా కేరళలో 47శాతం జేఎన్-1 ఉపరకం కేసులు నమోదయ్యాయి. కేరళలో 147, గోవాలో 51, గుజరాత్‌లో 34, మహారాష్ట్రలో 26, తమిళనాడులో 22, ఢిల్లీలో 16, కర్ణాటకలో 8, రాజస్థాన్‌లో 5 కేసులు నమోదయ్యాయి.

(మిగతా 2లో..)

## కాంగ్రెస్‌లో చేరే మొదటి ఎమ్మెల్యే నేనే : ఆర్కే



అమరావతి: వైఎస్ షర్మిల గురువారం కాంగ్రెస్‌లో చేరతారని తెలిపారు మంగళగిరి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి. మంగళగిరి నుంచి మళ్లీ పోటీ చేసే అంశంపై కాంగ్రెస్‌లో చేరిన తరువాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. పార్టీలో తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటానని చెప్పారు. ఏపీ నుంచి కాంగ్రెస్‌లో చేరే మొదటి ఎమ్మెల్యేను తానే అని అన్నారు ఆర్కే. ఇంకా ఎంతమంది కాంగ్రెస్‌లో చేరతారనే విషయం తనకు తెలియదని అన్నారు. తన సోదరుడు వైసీపీలో ఉంటే తాను మరో పార్టీలో చేరకూడదని ఏమీ లేదని.. కుటుంబం వేరు, రాజకీయాలు వేరు అని ఆర్కే తెలిపారు. కుటుంబ బంధాలకు విలువ ఇస్తూనే.. రాజకీయాల్లో కొనసాగుతానని చెప్పారు.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)
SNEHA MACS
SNEHA CLUB
SNEHA GROUP OF ORGANISATIONS 23 YEARS CELEBRATIONS

BENEFITS
- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

Schedule of Interest Rates on Fixed & R.D.Accounts

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 6.00% | 6.50% |

Money Multiplier Scheme
Your valuable money is Double in 7 Years
Minimum 10,000/- and above

SPS
సంవత్సరానికి 11.00%వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55.000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/- *షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205,9246663046,7660027696 చింతలపూడి : 7660027675
తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 పొన్నూరు : 9618444604
ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016
తెలంగాణ : డోర్.నెం. 6-29÷3,మూడవ అంతస్తు , దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.
E-mail:snehamacsltd@gmail.com

## పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి చేస్తా: టీడీపీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యం.యం.కొండయ్య



చీరాల, జనవరి 03, ప్రజాపాలన : పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి చేస్తామని, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యం.యం.కొండయ్య స్పష్టం చేశారు. చీరాల టిడిపి కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా, తెలుగుదేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యం.యం.కొండయ్య, టిడిపి నేతలతో కలిసి, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఇంచార్జ్ కొండయ్య మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే మహిళల హక్కుల కోసం, బాలికల విద్యా వికాసం కోసం, సమ సమాజ స్థాపనకు చేసిన కృషి అందరికి ఆదర్శనీయమన్నారు. మహిళాసాధికారత దిశగా చేసిన సేవలు చిరస్మరణీయ మని, పూలే దంపతుల ఆశయాల సాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలి: డి.ఎం.అండ్ హెచ్.ఓ.డాక్టర్. విజయమ్మ



చీరాల, జనవరి 03, ప్రజాపాలన : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని, ప్రజలు వినియోగించుకోవాలని, బాపట్ల డి.ఎం.అండ్‌హెచ్.ఓ. డాక్టర్. విజయమ్మ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమంలో భాగంగా, చీరాల మరియమ్మ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద, ఏర్పాటుచేసిన వైద్య శిబిరాన్ని, బాపట్ల డిఎం అండ్ హెచ్ఓ. డాక్టర్.విజయమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ విజయమ్మ మాట్లాడుతూ, జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ప్రజలు విని యోగించుకోవాలని, చీరాలలోని ఆరోగ్యశ్రీ నెట్వ ర్క్ స్పెషాలిటీ డాక్టర్లు, వైద్య శిబిరంలో పాల్గొని వైద్య సేవలను అందిస్తూ ఉన్నారని, దీర్ఘకా లిక వ్యాధులతో బాధపడుతున్నవారికి, రెండో విడ త కార్యక్రమంలో వైద్యం చేయించుకున్నవారికి, నేరుగా ప్రతినెలా నెలకు సరిపడామందులు, వారి ఇంటి వద్దకు పోస్టు ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చీరాల మున్సిపల్ డి.ఇ.ఏసయ్య, ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పి టల్ శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ జి.నవీన్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివలస దేవరాజు, పి హెచ్ సి వైద్యులు డాక్టర్ గంజి శిరీష, డాక్టర్ చంద్ర శేఖర్, శేషు, ఆరోగ్యమిత్రలు, సచివాలయ, వైద్య సిబ్బంది,వాలంటీర్లు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదు: శాసనసభ్యులు మేక ప్రతాప్



నూజివీడు, జనవరి 03, ప్రజాపాలన ప్రతినిధి: జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం లేదని నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. స్థానికి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తరువాతనే 2024 ఎన్నికలకు వెళతామని చెప్పిన మన ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చారన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ రూ. 3,000 చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. మీ బిడ్డ ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాడంటేనే నాకు ఓటు వేయండి అని ధైర్యంగా చెపుతున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది జగన్ మాత్రమే అన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ అబద్ధాలు, భూటాకాలు అని ప్రజలందరికీ తెలుసని, వాటిని ఎవ్వరూ నమ్మడంలేదన్నారు. గతంలో అనేక హామీలు ఇచ్చి గెలిచిన తరువాత వాటిలో ఏ హామీ నెరవేర్చలేదన్నారు. డ్వాక్రా మహిళల, రైతుల ఋణ మాఫీ చేస్తా, పేదలకు యిళ్ల స్థలాలు పంపిణీ అంటూ అనేక హామీలు ఇచ్చి ఏమి నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలందరూ 2024 ఎన్నికల్లో జగన్ కే ఓటు వేసి రెండవ సారి కూడా జగన్ నే ముఖ్యమంత్రిని చేయాలని శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గుడిమళ్ళ కృష్ణంరాజు, వైస్ ఎంపిపి శ్రీవాణి చౌదరి, ఎంపిడిఓ విజయ కుమార్, వైసిపి నాయకులు విజయకుమార్, అచ్చి కాసులు, చల్లారి రాఘవ, దండుబోయిన రవి, పింఛన్ లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక హోదా అంశాన్ని ఎన్నికల్లో వాడుకుని వదిలేస్తున్నారు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర సమస్యలు తీర్చలేకపోయారన్నారు.మణిపూర్ లో ఒక మతంపై అంతగా హింసాకాండ జరుగుతుంటే స్త్రీలను వివస్త్రలను చేసి నడి బజార్లో తిప్పుతుంటే కళ్లప్పగించి చూశారే తప్ప కనీస మానవత్వం కూడా చూపలేదు .వాళ్ళ ఓట్లతో లబ్ది పొందిన వారు కూడా మౌనంగా, కనీసం ఒక ఖండన కూడా చేయక పోగా అధికారంలో ఉన్న వారికే పార్లమెంట్ సాక్షిగా మద్దత్తు పలికిన ఈ పార్టీలు ప్రజా సమస్యల గురించి పోరాటం చేస్తామనడం దారుణం అన్నారు.కోడి కత్తి కేసులో దాడి చేసింది ఎవరో కనిపెట్టలేక పోవడం వల్లే ఒక ఎస్ సి యువకుడు జైల్లో నాలుగున్నర సంవత్సరాల నుండి మగ్గుతున్నాడు ఇవన్నీ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారు. అందుకే ఒక ప్రశ్నించే గొంతుకగా ప్రజల తరపున నిలబడడం కోసం ప్రజా గొంతుకై వెలుగెత్తు చాటడం కోసం ఆల్ తెలుగు ప్రజా పార్టీ ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రం అప్పుల పాలు కాకుండా ఉండేందుకు, అవినీతి రహిత పాలన అందించడం కోసం, అధికారం కేవలం రెండు కులాలకు మాత్రమే పరిమితం కాకుండా అందరికి దక్కాలన్న లక్ష్యంతోనే పార్టీని ఏర్పాటు చేశామన్నారు.సమన్యాయం కావాలంటూ అంబేద్కర్ చూపించిన బాటలో, ఆయన ఆశయాలతో ఆల్ తెలుగు ప్రజాపార్టీ అధికారంలోకి రావడం, బీసీ ని ముఖ్యమంత్రి చేయడం ఖాయం అని ఆయన తెలిపారు.

## తెలుగు రాష్ట్రాల్లో కరోనా కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో రెండు , ఒడిశాలో ఒక జేఎన్-1 ఉపరకం కేసులు నిర్ధారణ అయ్యాయి. మరోవైపు దేశవ్యాప్తంగా గడిచిన 24 గంటల్లో 573 కరోనా కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. మొత్తం క్రియాశీల కేసుల సంఖ్య 4565కు చేరుకుంది. మరోవైపు జేఎన్-1 ఉపరకాన్ని ప్రత్యేకమైన వేరియంట్ ఆఫ్ ఇంట్రెస్ట్‌గా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. దీని వ్యాప్తి వేగంగా ఉన్నప్పటికీ.. ముప్పు తక్కువేనని తెలిపింది. అమెరికా, సింగపూర్ సహా పలు దేశాల్లో ఈ సబ్ వేరియంట్ వ్యాప్తిలో ఉన్నట్లు వెల్లడించింది. భారత్‌లోనూ ఈ ఉపరకం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ తెలిపింది. అయితే ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఊపిరితిత్తుల సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఎక్కువ జాగ్రతగా ఉండాలని హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజారావు సూచించారు. కరోనా లక్షణాలు ఉన్నవారు ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలన్నారు.

## అట్టహాసంగా వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ ప్రమాణ స్వీకారం




చీరాల, జనవరి 03, ప్రజాపాలన : ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా పోలుదాసు రామకృష్ణ ప్రమాణ స్వీకార మహోత్సవం, అతిరథ మహారథుల మధ్య అట్టహాసంగా జరిగింది. ప్రెసిడెంట్ రామకృష్ణతో పాటు, నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవ వేడుకలను, రోటరీ కమ్యూనిటీహాలులో అత్యంత ఘనంగా నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా హాజరైన 203 డిస్ట్రిక్ట్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య, డిస్ట్రిక్ట్ గవర్నర్ పి.శ్రీనివాసులు రెడ్డి, సెక్రెటరీ వెంకటేశ్వర్లు,డిస్ట్రిక్ట్ కోశాధికారి రామ మోహనరెడ్డి తదితరులు మాట్లాడుతూ, ఇప్పటివరకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహి స్తుండటం ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి, వాకర్స్ అసోసియేషన్‌కు, వాకర్స్ ఇంటర్నేషనల్‌లో ఈ సంవత్సరం ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్, వాకర్స్అసోసియేషన్ సభ్యులు దోగుపర్తి వెంకట సురేష్ సహకారంతో, రూ.4500/- ల విలువగల సైకిల్ ని, గుండాల నిఖిలేశ్ అనే పేద విద్యార్థికి, సీతారామయ్య, శ్రీనివాసులు రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.వాకర్స్ ఇంటర్నేషనల్ లో 6 కోట్ల రూపాయలు ఫండ్ ఉందని,దాని మీద వచ్చే వడ్డీతో పలు సేవా కార్యక్రమాలు చేస్తు న్నామని వివరించారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ,సెక్రెటరీ చారుగుళ్ళ గురుప్రసాద్, కోశాధికారి గొడవర్తి సుధాకరరావు, అమరా వీరాంజనేయులు, వలివేటి మురళీకృష్ణ, డి.వి.సురేష్, డి.తిరుపతిరావు, బదిరినాథ్, శీరాం రమేష్, వాకర్స్అసోసియేషన్ సభ్యులు, ఆ యా రంగాల అతిరథ మహారథులు పాల్గొన్నారు.

## బిసి సంఘం అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి



గుడివాడ : నియోజకవర్గం బిసి సంఘం ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు నాయకులు బండారు రాధాకృష్ణ, సయ్యద్, గులిపల్లి ప్రభాకర్‌రావు, నైనవరపు శేషుబాబు, దగ్గు వెంకటేశ్వరరావు, జడిమేను కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం - మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ : జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరమాని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. బుధవారం స్థానిక 21వ వార్డ్ మందపాడు, 26వ వార్డ్ కార్మికనగర్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేస్-2 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మండలి హనుమంతురావు, ఎం.వి నారాయణరెడ్డి, వార్డు పెద్దలు పాల్గొన్ని ఆరోగ్య సురక్ష క్యాంపులో వసతులు, మందుల పంపిణిని పరిశీంచారు.

## రిలే నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపిన పర్వతనేని గంగాధర్



నూజివీడు, జనవరి 03,ప్రజాపాలన ప్రతినిధి: కొత్తగా తీసుకువచ్చిన ఏపీ భూహక్కుల చట్టం-2022 పూర్తిగా ప్రజా వ్యతిరేకంగా ఉందని నూజివీడు నియోజకవర్గ టిడిపి నాయకులు పర్వతనేని గంగాధర్ అన్నారు. బుధవారం ఏపీ భూహక్కుల చట్టం-2022 వ్యతిరేకంగా నూజివీడు బార్ అసోసియేషన్ తలపెట్టిన రిలే నిరాహార దీక్షను బుధవారం పర్వతనేని గంగాధర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ చట్టం పూర్తిగా దోపిడీ చేసే విధంగా ఉందని, ఇంతకుముందు గనులు, భూములు ఏ విధంగా దోపిడీ చేశారో, భూములు దోపిడీకి కొత్తగా ప్లాన్ రూపొందించి తీసుకొచ్చిన ఈ చట్టం పూర్తిగా చట్ట వ్యతిరేకమన్నారు. ఈ చట్టం సామాన్యుల భూములను దోచుకునే విధంగా ఉందని, ప్రజలందరూ ఈ యాక్ట్ కు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. న్యాయవ్యవస్థను పక్కనపెట్టి, తన స్వంత ప్రయోజనాలకు ఈ కొత్త చట్టం తీసుకొచ్చారని, ఈ చట్టం ను పూర్తిగా వ్యతిరేకిస్తూ నూజివీడు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలపెట్టిన ఈ నిరాహార దీక్షకు నా పూర్తి సంఘీభావం తెలియజేస్తున్నట్లు గంగాధర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అక్కినేని చందు, బార్ అసోసియేషన్ సభ్యులు, తమ తదితరులు పాల్గొన్నారు.

# దళారులు లేరు.. దత్తపుత్రులు లేరు

(మొదటి పేజీ తరువాయి)

లంచం ఇస్తే తప్ప పని జరిగేది కాదని.. జన్మభూమి కమిటీల ద్వారా అర్హులను నిర్ణయించేవారని సీఎం జగన్ దుయ్యబట్టారు. రాబోయే రోజుల్లో ఇంకా ఎక్కువ అబద్ధాలు చెప్పేందుకు చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ మీ ముందుకొస్తారన్నారని, . . ప్రతి ఇంటికి కేజీ బంగారం ఇస్తాను అని చెబుతారంటూ విమర్శించారు.

**దోచుకోవడం .. దాచుకోవడమే చంద్రబాబు,పవన్ ల పని ..**

జగన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ, చంద్రబాబు, పవన్ కలిసి 2014లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు. పేదలకు మూడు సెంట్ల భూమి ఇస్తామని వాగ్దానం చేశారు. ఒక్క సెంటుకూడా ఇవ్వలేదు. చంద్రబాబు హయాంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగింది.. ప్రశ్నిస్తానన్న దత్తపుత్రుడు అప్పుడు కనీసం లేఖకూడా రాయలేదు. చంద్రబాబు అవినీతిని కేంద్ర దర్యాప్తు సంస్థలు నిర్ధారించి న్యాయస్థానం జైలుకు పంపింది. జైల్లో ఉన్న అవినీతివరుడు చంద్రబాబును జైలుకెళ్లిమరీ దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ పరామర్శించారు. అవినీతికి తావులేకుండా పాలన చేస్తున్న మన ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారంటూ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అవినీతిలో పవన్ కల్యాణ్ కూడా



భాగస్వామి అంటూ జగన్ అన్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవటం దాచుకోవటం మాత్రమే జరిగిందని, అప్పట్లో దొంగల ముఠా పాలన జరిగిందని విమర్శించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు అమ్మవడి స్కీం లేదు, రైతు భరోసా స్కీం లేదు, వైఎస్సార్ ఆసరా అనే స్కీం లేదు. వైఎస్ఆర్ చేయూత అనే స్కీం లేదు.. కానీ ఇప్పుడు మీ జగన్ హయాంలో పేదలకు ఇబ్బందులు తొలగించే విధంగా అన్ని పథకాలను అమలు చేస్తున్నామని జగన్ చెప్పారు.

**పవన్ లేఖకు స్ట్రాంగ్ కౌంటర్**

ఇటీవల పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వంలో పేదలకు నిర్మిస్తున్న ఇండ్లలో అవినీతి జరిగిందని, విచారణ జరిపించాలని కేంద్రానికి లేఖ రాసిన విషయం తెలిసిందే. ఈ లేఖపై కాకినాడ సభలో సీఎం జగన్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ లపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రతి పేదవారికి ఇండ్లు ఉండాలనే లక్ష్యంతో ఇండ్లు నిర్మించి ఇస్తున్నామని జగన్ అన్నారు. ఈ క్రమంలో 31లక్షల మందికి మహిళల పేరుపై ఇండ్ల పట్టాలు ఇచ్చామని, మరో 20లక్షల ఇండ్లు ఈరోజు నిర్మాణంలో ఉన్నాయని సీఎం జగన్ అన్నారు. పేద ప్రజలకు సొంతిల్లు ఉండాలని తాను తాపత్రయ పడుతుంటే.. దానిలో అవినీతి జరిగిందని, విచారణ జరిపించాలంటూ చంద్రబాబు దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ కేంద్రానికి లేఖ రాశారని, తద్వారా పేదలకు ఇచ్చే ఇండ్లనుసైతం అడ్డుకోవాలని చంద్రబాబు, పవన్ కుట్రపన్నుతున్నారని జగన్ ఆరోపించారు.

**పింఛన్ మూడు వేలకు పెంచాం..**

గతంలో ఎన్నికలకు ఆరు నెలల ముందువరకు 39లక్షల మందికి మాత్రమే పెన్షన్ ఇచ్చారని, ఇప్పుడా సంఖ్య రెండింతలైందన్నారు జగన్.. ఎన్నికల రెండు నెలల ముందు వరకు కేవలం రూ. వెయ్యి పెన్షన్ మాత్రమే ఇచ్చారని గత టీడీపీ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పెన్షన్ ను పెంచుకుంటూ రూ. 3వేలు అందిస్తున్నామని అన్నారు. చంద్రబాబు హయాంలో నెలకు రూ. 400 కోట్లు ఇచ్చారని, ఇప్పుడు రూ. 2వేల కోట్లు ఇస్తున్నామని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ పెన్షన్ అందజేస్తున్నామని సీఎం జగన్ చెప్పారు. ఇక నేడు కాకినాడలో . సుమారు 105 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.కాకినాడలో తాగునీరు కోసం రూ. 47కోట్లు మంజూరు చేస్తున్నానని వెల్లడించారు.

**సీఎం జగన్‌కు ముత్తా నవీన్ థ్యాంక్స్**

కాకినాడలో అతి పెద్ద బ్రిడ్జి కి మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ వారధిగా పేరు పెట్టారు. ఈ బ్రిడ్జిని స్వయంగా సీఎం జగన్ ప్రారంభించటంపై ముత్తా కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాకినాడలో సీఎం జగన్ మోహన్ రెడ్డిని ముత్తా గోపాలకృష్ణ రెండో కుమారుడు డాక్టర్ నవీన్ కలిసి ప్రభుత్వ నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారరు. తమ కుటుంబం తరుపున కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి ముత్తా గోపాలకృష్ణ మూడు దశాబ్దాల పాటు రాజకీయ నేతగా, కాకినాడ అభివృద్ధి కోసం ఎంతో పరితపించారని, ఆయన సేవలను గుర్తించి కాకినాడ వంతెనకు ముత్తా గోపాల కృష్ణ వారధి పేరిట సీఎం తన స్వహస్తాలతో ప్రారంభించటం గర్వకారణంగా ఉందన్నారు. ముత్తా గోపాలకృష్ణ వారధి శిలాఫలకం ప్రారంభించగానే సీఎం జగన్ కు పుష్పగుచ్చం ఇచ్చి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్ర శేఖర్ రెడ్డికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు టాబ్స్ పంపిణీ




టంగుటూరు ప్రజాపాలన ప్రతినిధి : మండలం లోని కందులూరు ప్రాథమికోన్నత పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం చే సరఫరా చేయబడిన టాబ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న రామరాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యపై చాలా ఖర్చు పెడుతున్నదనీ, నాడు–నేడు, విద్యాకానుక గోరుముద్ద లాంటి ప్రోగ్రాములు కాకుండా నేడు డిజిటల్ విద్యలో భాగంగా టాబ్స్ పంపిణీ జరుగుతుందని విద్యార్థిని, విద్యార్థులంతా సక్రమంగా వినియోగించుకుని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కాకర్లపూడి రజిని వైస్ చైర్మన్ సుల్తాన్ బి, ఆనంద్ పాటశాల ఉపాధ్యాయులు సిహెచ్ శ్రావణ్ కుమార్, ఎన్. రాధికా రాణి, నరేంద్ర, వెంకటేశ్వర్లు, వసుంధర, సుభాషిని, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జి వి ఎస్ ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



ఉలవపాడు :ప్రజాపాలన ప్రతినిధి :గవర్నమెంట్ జూనియర్ కళాశాల ఉలవపాడు నందు భారతదేశ తొలి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈమె జయంతిని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ .డి.జిలాని భాషా విద్యార్థులకు ఈమె జీవిత చరిత్రను, మహిళా పురోగతికి ఆమె చేసిన సేవలను కొని యాడి నారు. అనంతరం మతా సావిత్రి భాయి పూలే వేషధారణలో వచ్చినవిద్యార్డినులు వర్షా , ఆకాంక్ష లను ప్రిన్సిపల్ మరియు అధ్యాపకులు అశర్వదించారు, బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు . పై కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు అందరూ పాల్గొని జయప్రదం చేశారు

## జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో న్యాక్ బి ప్లస్ లభించింది

**కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి**



ఉలవపాడు :ప్రజాపాలన ప్రతినిధి :ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉలవపాడుకు న్యాక్ బిం గ్రేడ్ లభించింది. గత నెల 28, 29 వ తేదీల్లో న్యాక్ పీర్ టీమ్ కళాశాలను సందర్శించి కళాశాలలోని మౌలిక వసతులను, బోధనా విధానాలను, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి కళాశాలకు న్యాక్ వారు బిం గ్రేడ్ (సి.జి.పి.ఏ – 2.52 గ్రేడ్ పాయింట్లు) ప్రధానం చేశారు. న్యాక్ కో–ఆర్డినేటర్ జి. సాయి సురేశ్ , ఐ.క్యు.ఏ.సి కో–ఆర్డినేటర్ మాణిక్యరావు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థుల యొక్క సమిష్టి కృషే ఈ విజయానికి కారణమని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈకార్యక్రమంలో భాగస్వాములై సహకరించిన పూర్వ విద్యార్థులకు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ మహిళ ఉపాధ్యాయ దినోత్సవం



ఉలవపాడు : ప్రజాపాలన ప్రతినిధి :ఉలవపాడు జి వి ఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి ఎల్ సుధారాణి అధ్యక్షతన ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ డి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఆమె మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులుగా ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆమె జీవిత విశేషాలు గూర్చి ప్రసంగించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు విద్యార్థులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి. సాయి సురేష్, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ మాణిక్యరావు, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైయస్సార్ భీమా మట్టి ఖర్చులు పదివేల రూపాయలు అందజేసిన వేల్పుల సునీత శ్రీనివాస్



కంచికచర్ల, జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లోని బంగ్లా రోడ్డు సమీపంలో షేక్ బాజీ వయసు 48 సంవత్సరాలు అతను ఆకస్మికంగా గుండెపోటుతో మరణించారు. ప్రభుత్వ సహాయం వైయస్సార్ ప్రమా ద భీమా లక్ష రూపాయలు రావాల్సి ఉండగా మట్టి ఖర్చులు నిమిత్తం సర్పంచ్ వేల్పుల సునీత చేతుల మీదుగా పదివేల రూపాయలను ఇవ్వడం జరిగింది .బాజీకి భార్య నాగుల్ బి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ వేల్పుల సునీత శ్రీనివాస్, సెక్రటరీ మీర్జావలి, సీనియర్ అసిస్టెంట్ ఇల్లా సుబ్బారావు,సచివాలయం –2 వెల్ఫేర్ అసిస్టెంట్ పు ణ్య పావని, వాలంటీర్ భాగ్యలక్ష్మి, వార్డు మెంబర్ లు గొర్రెపాటి సతీష్, బర్రె శంకర్రావు,దాసరి పుణ్యవతి రా జా,ఎంపీటీసీ గోగులోత్ ఇందిరా శివ నాయక్, పంచా యతీ సిబ్బంది భూషణం మరియు సుధాకర్ మొద లగువారు పాల్గొన్నారు.

## టాటా ఏసీ కారు డి



ప్రజాపాలన ప్రతినిధి పోరుమామిళ్ల మండలం: కడప జిల్లా పోరుమామిళ్ల బద్వేల్ ప్రధాన రహదారిలో చెన్నారెడ్డిపేట సమీపాన కారు టాటా ఏస్ ఢీకొనడం జరిగింది ఈ ఘటనలో ముగ్గురు తీవ్ర గాయాలు కావుగా ఒకరు ప్రాణాపాయం ఉందని అతను కొనవోపిలో ఉన్నారని ప్రభుత్వ ఆస్పటల్ వారు తెలియజేశారు వెంటనే సంఘటన స్థలానికి వెళ్లిన పోరుమామిళ్ల ఎస్సై మల్లికార్జున రెడ్డి వారితో పాటు హెడ్ కానిస్టేబుల్ మోహన్ రెడ్డి కానిస్టేబుల్ బాల నరసింహులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్య అధికారులు వారిని పరిశోధన చేసి కడప రిమ్స్ హాస్పిటల్ కి తరలించడం జరిగింది ఇందులో కారు డ్రైవర్ వ్యక్తి అని తెలుస్తుంది మరియు టాటా ఏసి డ్రైవర్ బాలరాజు ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని వారు తెలియజేశారుమరియు మిగతా ముగ్గురికి తీవ్ర గాయాలయాన్ని వారు కూడా కోలుకొని పరిస్థితుల్లో ఉన్నారని వైద్య అధికారులు తెలియజేశారు వీరందరూ కూడా పోరుమామిళ్ల ఉండే కాశినాయన సప్లయర్స్ లో పనిచేసేవారని వీరిలో ఒకరు మృతి చెందగా మిగతా ముగ్గురికి తీవ్రంగా గాయాలయ్యాయి. వారి కుటుంబంలో విషాదం నెలకొల్పడం జరిగింది వెంటనే కుటుంబ సభ్యులు తెలుసుకొని పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి రావడం వారిని చూడడం జరిగింది వెంటనే స్పందించిన ఎస్సై మల్లికార్జునరెడ్డి వారిని ఓదార్చడం జరిగింది. ఇందులో కారు డ్రైవర్ ఓవర్ డ్రైవింగ్ చేయడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రజలు తెలియజేశారు కావున వారి కుటుంబాలకు న్యాయం చేకూరుస్తారని ప్రజలు తెలియజేస్తున్నారు

## సేవే లక్ష్యం కావాలి: జెకే ట్రస్ట్ అధినేత డాక్టర్ జయ కిషన్



నూజివీడు, జనవరి 03, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణంలో పేదలకు జెకే ట్రస్ట్ అధినేత డాక్టర్ జయ కిషన్ బుధవారం దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలంలో దుప్పట్లు లేక పేదలు ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతో దుప్పట్లు, రగ్గులు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. తన సంపాదనలో కొంత భాగం పేదల సేవకు వినియోగించటం జరుగుతుందన్నారు. తన అమ్మమ్మ గ్రామమైన బత్తులవారి గూడెం, నూజివీడు పట్టణం, పట్టణ పరిసర ప్రాంతాలు, తాను వైద్య సేవలు అందిస్తున్న విజయవాడ నగర ప్రాంతంలో నిరుపేదలకు నూతన వస్త్రాలు, పోషకాహారం, దుప్పట్లు, రగ్గులు, చెప్పులు, టోపీలు, స్వెటర్లు వితరణగా అందచేస్తున్నట్లు వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సంపాదనలో కొంత భాగం, అవకాశం ఉన్న మేరకు పేదలకు సాయం చేయడం బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. సాటివారిని ప్రేమించడం, నిరుపేదలను ఆదరించడం భారతీయ సంస్కృతిలో భాగమేనన్నారు. తన పెద్దలు తనకు సూచించిన సేవా మార్గాన్ని ఎంపిక చేసుకున్నానని, తన తర్వాతి తరానికి అదే మార్గాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా మార్గంలో పయనిస్తే ప్రభుత్వంతో పని లేకుండా పేదరికాన్ని త్వరితగతిన తరిమికొట్ట వచ్చునని అన్నారు.

## కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోంది



విజయవాడ: రాబోయే ఎన్నికలకు ఈ సమావేశం చివరిదని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. ఎన్నికలకు సమాయత్తం అయ్యేలా ఇవాళ, రేపు సమావేశాలు ఉంటాయన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బీజేపీ జెండా రెపరెపలాడుతోందన్నారు. కొన్ని చోట్ల అధికారం పంచుకుంటుందన్నారు. ఏపీకి చేసిన మేలు ప్రజలకు వివరించే బాధ్యత పదాధికారులదేనన్నారు. వికసిత్ భారత్ ద్వారా కేంద్ర పథకాలను వివరిస్తున్నామని పురందేశ్వరి అన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా చెప్పుకుంటున్నారన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం ద్వారా ఇవి కేంద్ర పథకాలను ప్రజలు తెలుసుకుంటున్నారన్నారు. పదేళ్లలో ప్రజలకు ఏం చేసేమో మనమే చెప్పాలన్నారు. రాష్ట్ర పరిస్థితులను మనం బేరీజు చేసుకోవాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 3 లక్షల కోట్లకు పైగా అప్పులు చేసిందని పురందేశ్వరి అన్నారు. ప్రస్తుత వైసీపీ రాష్ట్ర ప్రభుత్వం ఆ అప్పులను 12 లక్షల కోట్లకు పైగా తీసుకెళ్లి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చేసిందన్నారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందన్నారు. ప్రతి పథకం వెనకాల ఒక స్కాం ఉందన్నారు. డబ్బులు వేస్తూనే ప్రతి పథకంలో తమ వాటా ఉండే విధంగా అవినీతికి పాల్పడుతున్నారని పురందేశ్వరి పేర్కొన్నారు. “రైతాంగం నైరాశ్యంలో కూరుకుపోయింది. మొన్న తుపాను దాటికి రైతాంగం అనేక ఇబ్బందులు పడ్డారు. రైతు పార్టీ అని చెప్పుకునే వైసీపీ రైతాంగానికి ఏం చేసిందో చెప్పాలి. విశాఖలో మహిళపై పాశవికంగా అత్యాచారం చేయడం దుర్మార్గం. దిశ యాప్ ఉందని సీఎం జగన్ గొప్పగా చెప్తున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు రాలేదు. ఐదు లక్షల ఉద్యోగాలిస్తానని హామీ ఇచ్చిన జగన్ మాట ఏమైంది? ఎస్సీ నియోజకవర్గాల్లోనూ పెద్దిరెడ్డి లాంటి వాళ్లు పెత్తనం చెలాయిస్తున్నారు. రిజర్వేషన్ ఉంది కాబట్టి ఎమ్మెల్యేగా అవకాశ మిచ్చారని వైసీపీ ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు” అని పురందేశ్వరి పేర్కొన్నారు.

## లంకల్లో నివాసం ఉంటున్న ప్రజల వద్దకు వెళ్లిన ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



కంచికచర్ల జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని గని ఆత్కూరు శివారు లంక గ్రామాల్లో ని వాసం ఉంటున్న ప్రజల వద్దకు స్థానిక ఎమ్మెల్యే జగ న్మోహన్ రావు వెళ్లి పరామర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశారు ఈ లంక గ్రా మాలకు చేరటానికి కాలినడకన ఎమ్మెల్యే వెల్లారుగత 30 ఏళ్ళుగా ఏ ఎమ్మెల్యే కూడా లంకల్లోకి రాని పరి స్థితి.లంకల్లో నివాసముంటున్న ప్రజలను కలిసి మా ట్లాడిన ఏకైక ఎమ్మెల్యే మొండితోకగత నెలలో కురిసి న వర్షాలకు లంకల్లోని అరటి తోటలు దెబ్బతినడం తో.. పంట నష్ట పరిహారం అందించాలని ఎమ్మెల్యే ని కోరిన లంక భూముల రైతులు త్వరితగతిన పరిహా రం అందజేయడానికి ప్రయత్నం చేస్తానని లంకలో ని వసించే ప్రజలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారుఈ కార్యక్ర మంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొ న్నారు

## అంగన్వాడీ కార్యకర్తలను అక్రమ అరెస్టు చేయడం దౌ ర్భాగ్యం: శ్రీరాం చిన్నబాబు



జగ్గయ్యపేట జనవరి 3 ప్రజాపాలన ప్రతినిధి అంగ న్వాడి కార్యకర్తలు వారి డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా గత 23 రోజులుగా ధర్నాలు నిరసనలు చే పట్టారు అదే క్రమంలో బుధవారం విజయవాడ పిలు పునిచ్చిన నేపథ్యంలో పోలీసులు వారిని వెళ్లకుండా నిర్బం ధించారుఅంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి చిల్లకల్లు గ్రామంలో పాలకేంద్రం ఫంక్షన్ హాల్ వద్ద నిర్బంధించినటువంటి అంగన్వాడీ కార్య కర్తలకు సంఘీభావం తెలిపిన శ్రీరాం చిన్నబాబు ఈ సందర్భంగా చిన్నబాబు మాట్లాడుతూగత 23 రోజు లుగా జగ్గయ్యపేట పట్టణంలో సమ్మె చేస్తున్నటువం టి అంగన్వాడీలను ఈ ప్రభుత్వం పట్టించుకోక పోవ డంతో కలెక్టర్ కి తమ సమస్యలను విన్నవించుకోవ డానికి చలో కలెక్టర్ కార్యక్రమాన్ని చేపట్టి విజయవా డ తరలి వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తలను ఎక్కడిక క్కడ అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడం దౌర్భా గ్యం అన్నారు. మహిళా పక్షపాతి ఈ ప్రభుత్వం అని చెప్పుకునే ప్రభుత్వమే మహిళలని ఈ రకంగా అక్ర మంగా అరెస్టులు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచే టు అన్నారు. ఈ కార్యక్రమంలో చిలకలు గ్రామ తెలు గుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పలువురు నేతలకు మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య పరామర్శ

నందిగామ జనవరి 3 ప్రజా పాలన ప్రతినిధి బుధవా రం పట్టణంలో



పలు వార్డులలో పట్టణ తెదేపా కౌన్సి లర్లు మరియు స్థానిక తెదేపా నేతలతో కలిసి మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యపర్యటించారు. ఈ మేరకు అనారోగ్య సమస్యలతో ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచున్న పలువురు నేతలు వందేమాతరం అశోక్, పులిపాటి లక్ష్మణరావు, కందుకూరి కోటేశ్వర రావు, యర్రగొర్ల నరసింహారావులను వారి స్వగృహం లో కలుసుకుని పరామర్శించి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు

## జనసేనలో చేరిన పెమ్మాడి సుధాకర్



నరసాపురం, జనవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల పట్ల, పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన నరసాపురం పట్టణానికి చెందిన పెమ్మాడి సుధాకర్ బుధవారం విజయవాడ నోవోటెల్ హొటల్లో జరిగిన సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యుడు, తెదేపా– జనసేన రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యుడు, నరసాపురం నియోజకవర్గ పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్, జనసేన పార్టీ పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సమక్షంలో వైసీపీ నుంచి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పెమ్మాడి సుధాకర్ కు నాదెండ్ల మనోహర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ విజయానికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నరసాపురం మండల అధ్యక్షుడు ఆకన చంద్రశేఖర్, తోట నాని, పెమ్మాడి కిరణ్, ఇంటి మురళి పలువురు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 03, జనవరి 2024

## ఆధునిక ప్రపంచం అసలు గుట్టు ఏమిటి?

సృష్టి రహస్యంపై ఆసక్తిలేని మనిషి ఉండడు. అది ప్రేరేపిస్తున్న అన్వేషణే మన చరిత్ర అయింది. ఆ క్రమంలోనే మతాలు పుట్టాయి. పురాణాలు పురుడు పోసుకున్నాయి. సాహిత్యాలు ఉద్భవించాయి. తత్వ జిజ్ఞాసలు ఎదిగాయి. విజ్ఞానాలు వికసించాయి. కాలక్రమంలో లోక సృష్టిపైనే కాదు.. సమాజ పుట్టుక గురించీ కొత్తచూపు మొదలైంది. ఆర్థిక అంతరాల మూల కారణాలపై పరిశోధనలు పెరిగాయి. ధనిక పేద సమాజాల చరిత్రపై లోతైన విశ్లేషణలు మొదలయ్యాయి. అట్లా వచ్చిన వాటిల్లో 'రాబట్ బి మార్క్స్' రాసిన 'ఆధునిక ప్రపంచ మూలాలు' అన్న రచన చాలా ముఖ్యమైంది. ఎంతో చరిత్ర కలిగిన దేశాలు వెనుకబడి పోవటం అందరికీ తెలిసిందే. పరాయి పాలనలోనూ మగ్గిపోయాయి. స్వంతపాలన కోసం విన్నపాలూ విప్లవాలూ చేయాల్సి వచ్చింది. ఆర్థిక, సాంకేతిక పరాధీనతలు సర్వసాధారణం అయ్యాయి. ఈ దుస్థితికి కారణాలేమిటి? మన సనాతన సంస్కృతుల్లోనే లోపం ఉందా? ఆర్థిక పరుగుకు పనికిరాని మత నమ్మకాలు, విలువల్లో మనం కూరుకుపోయామా? కార్యకారణ సంబంధాలను వెతికే శాస్త్ర విజ్ఞానాన్ని విస్మరించి విఫల జీవులం అయ్యామా? ప్రయోగశీలతకు యూరపు సంస్కృతి మాత్రమే పెద్దపీట వేసిందా? సంప్రదాయాలను సమూలంగా ప్రశ్నించిన మహామహులు యూరపులోనే పుట్టి శాస్త్ర సాంకేతిక ఆధిక్యతను సంపాదించి పెట్టారా? వీటన్నిటికీ అవుననే సమాధానాలకు మనం అలవాటు పడిపోయాం. యూరపు మేధావులూ ఆ భావాల్నే కలగచేశారు. వీటిని ప్రశ్నించటం కొంతకాలం నుంచి మొదలైనా వాటి ప్రభావం ఇంకా బలంగానే ఉంది. ఇప్పటికీ పాశ్చాత్య ప్రమాణాలను, ఆర్థిక ఉన్నతిని అందుకోవటమే మనకు లక్ష్యంగా ఉంది. వ్యవసాయం, చేతి వృత్తులపై ఆధారపడిన సమాజాలన్నీ వేల ఏళ్లు కొనసాగాయి. ఈ రంగాల్లోని శ్రమజీవులు సృష్టించిన సంపదలో భారీగా వాటాలు రాబట్టి రాజులు, జమిందార్లు ఆధిపత్యం చలాయించారు. ఆధునిక ప్రపంచం ఆవిర్భావం అంటే ఈ సమాజం మౌలికంగా మారిపోవటమే. మరి కొత్త ప్రపంచం స్వభావం ఏమిటి? ప్రధానంగా అది నాలుగు పరిణామాల చుట్టూ తిరిగింది. ఇంకా తిరుగుతూనే ఉంది. అందులో మొదటిది.. పారిశ్రామికీకరణ ఊపందుకోవటం. రెండోది.. జాతీయ రాజ్యాలు (నేషన్ స్టేట్స్) ఏర్పడటం. మూడోది.. దేశాల మధ్యా, దేశాల లోపలా అర్థిక అంతరాలు విపరీతంగా పెరగటం. నాలుగోది.. పర్యావరణాన్ని కనీవినీ ఎరగని రీతిలో ప్రమాదకరంగా మార్చివేయటం. ఈ పరిణామాలు అభివృద్ధికి ఎంతగా కారణమయ్యాయో అంతే స్థాయిలో విధ్వంసాలనూ సంక్షోభాలనూ యుద్ధాలనూ సృష్టించాయి. 21వ శతాబ్దంలోనూ మనం దీన్నుంచి బయటపడలేదు. ప్రపంచాన్ని వణికిస్తున్న గ్లోబల్ వామింగ్, యుద్ధాలు, ఆర్థిక దోపిడీలే ఇందుకు నిదర్శనం. ఈ నాలుగు పరిణామాలు జరక్క ముందు యూరపుకు ఆధిపత్యం లేదు. ఆసియానే చాలా వాటిల్లో అగ్రగామిగా ఉండేది. జనాభా, సాంకేతికత, పరిశ్రమలు, రాజ్యనిర్మాణం.. ఇలా ఏ రంగాన్ని తీసుకున్నా ఆసియా ఆధిక్యత కనపడేది. ప్రపంచ జనాభా ఇప్పుడు 800 కోట్లు దాటింది. కానీ 1400 సంవత్సరంలో అది 38 కోట్లు మాత్రమే ఉండేది. అందులో 25 నుంచి 40 శాతం వరకూ చైనాలో ఉంటే భారత్‌లో మరో 20 శాతం మంది జీవించేవారు. యూరపులో 25 శాతం వరకూ ఉండేవారు. మిగిలిన జనాభా ముస్లిం రాజ్యాల్లోనూ, ఆఫ్రికా, అమెరికా ఖండాల్లోనూ ఉండేవారు. ఆనాడున్న 25 పెద్ద నగరాల్లో తొమ్మిది చైనాలో ఉండేవి. నాన్జింగ్ (చైనా) అత్యంత పెద్ద నగరం. రెండోది కర్ణాటకలోని మన విజయనగరం. ఇక మూడోది కైరో. ప్యారిస్ నాలుగో స్థానంలో ఉండేది. పెద్ద నగరాల్లో అయిదు మాత్రమే ఆనాడు యూరోపులో ఉండేవి. 1750 నాటికి ప్రపంచ జనాభా 100 కోట్లకు చేరుకున్నా దాని ప్రాంతీయ విస్తరణలో పెద్దగా మార్పు రాలేదు. ప్రపంచ ఆర్థిక సంపదలో మూడింట రెండు వంతుల వాటా భారత్, చైనాల నుంచే ఉండేది. వందేళ్ల తర్వాత అంటే 1850ల నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు వచ్చింది. యూరోపు ఆధిపత్యం దాదాపుగా స్థిరపడి పోయింది. ఇది ఎందుకు జరిగింది? యూరపు సంస్కృతి గొప్పతనం దానికి కారణం కాదు. అదే ఉంటే 1750లకు ముందూ యూరపు పలు రంగాల్లో అగ్రగామిగా ఉండేది. మరి కారణం ఏమిటి? కాలం కలిసొస్తే అనూహ్య ఘటనలు జరుగుతాయని మనం అనుకుంటాం కదా! అట్లాంటివే కొన్ని జరిగి యూరపు ఆధిక్యతకు దోహదం చేశాయి. ఇందులో ప్రధానమైంది అమెరికా ఖండాన్ని యాదృచ్ఛికంగా కనుక్కోటం. వెయ్యి ఏళ్ల కిందట చైనా సాధించిన అభివృద్ధి ప్రభావం ఆనాటి ప్రపంచమంతా పడింది. ఆ తర్వాత కొన్నాళ్లకు అంటే 1400 నుంచి 1800 వరకూ ఇంకా పుంజుకుని ప్రబల ఆర్థిక శక్తిగా మారింది. కాస్త ఆలస్యంగానైనా భారత్ కూడా గణనీయ ప్రగతినే సాధించింది. కచ్చితంగా చెప్పుకోవాలంటే ప్రపంచ ప్రధాన ఉత్పత్తుల్లో 70 నుంచి 80 శాతం ఆసియాలోనే ఉత్పత్తి అయ్యేవి. చైనా సిల్కు, పింగాణి, తేయాకుకు.. భారత వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలకు ఎనలేని గిరాకీ ఉండేది. వెండి నాణేల మారకం ఆధారంగా రెండు సమాజాల్లోనూ వ్యాపార లావాదేవీలు బాగా సాగేవి. దీంతో వెండికి విపరీతమైన డిమాండు ఏర్పడింది. అమెరికాలో అప్పనంగా దొరికిన వెండి యూరపు గతిని మార్చింది. ఆ వెండితో భారత్, చైనా ఉత్పత్తులను విరివిగా యూరపు వ్యాపారులు కొనుగోలు చేయటం మొదలు పెట్టారు. అప్పటికి ఉన్ని వస్త్రాల్లాంటి రెండుమూడు ఉత్పత్తులకు తప్ప దేంట్లోనూ యూరపుకు చెప్పుకోదగిన ప్రత్యేకత లేదు. ముఖ్యంగా భారత్, చైనాలకు అమ్మదగిన ప్రత్యేక వస్తువులు యూరపు దేశాల దగ్గర పెద్దగా లేనేలేవు. అమెరికా వెండితో ఆఫ్రికను బానిసలను కొని మళ్లీ అమెరికాకే తీసుకుపోయేవారు. అప్పటికే యూరపు వాసులు అంటించిన అంటువ్యాధులతో స్థానిక అమెరికన్లు కోట్లల్లో చనిపోయారు. 1491 నాటికి అమెరికా ఖండంలో 7 కోట్ల ప్రజలుంటే 1600 నాటికి ఆ సంఖ్య 80 లక్షలకు పడిపోయింది. పనికి మనుషులే దొరకకుండా పోయారు. క్రమేపీ బానిసల తరలింపు బాగా పెరిగింది. 1800 నాటికి 90 లక్షల మందిని పట్టుకెళ్లారు. బానిసల శ్రమతో చెరకు తోటలను పెంచారు. పత్తిని పండించారు. తయారైన చక్కెరను, ముడిపత్తిని భారీగా యూరపునకు తరలించారు. ఇక్కడో విచిత్రాన్ని చెప్పుకోవాలి. 1650 నాటికి శ్వేతజాతీయుల కంటే ఆఫ్రికన్లే అమెరికాలో అధిక సంఖ్యలో ఉండటమే ఆ విచిత్రం. కొల్లగొట్టిన బంగారం, వెండితో పాటు బానిసల శ్రమతో పండించిన పంటలు యూరపు వాసుల చేతుల్లో సంపదపోగు పడేలా చేసింది.

**సామాజిక దృక్పథంతో మీరు రాసే రచనలు**
editor. prajapalana@gmail.com
**మెయిల్ కు పంపించినచో ప్రజా పాలన**
**దినపత్రికలో ప్రచురించబడును**

# తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్కడు!



ఉభయ తెలుగు రాష్ట్రాల్లో, ఉభయ కమ్యూనిస్టు పార్టీల నుంచి అసెంబ్లీలో అడుగుపెట్టిన ఒకే ఒక్కడు కూనంనేని సాంబశివరావు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని కొత్తగూడెం నుంచి ఎన్నికల్లో సాధించిన విజయం ఘనమైనది. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు, మరో మాజీ మంత్రి, ఇంకా ఇతరులపైన ఈయన 27వేల పైచిలుకు భారీ మెజారిటీతో నెగ్గారు. కొత్తగూడెం నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుంచి జరిగిన ఎన్నికలలో ఇదే అత్యధిక మెజారిటీ. కూనంనేని ప్రజల కోసం ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొన్నారు. టాడా లాంటి నిరంకుశ కేసులతో సైతం జైలుపాలు అయ్యారు. పోలీసు కాల్పులను కూడా ఎదుర్కొన్నారు. మూడు పర్యాయాలు వరంగల్ సెంట్రల్ జైళ్లలో నెలల తరబడి ఉన్నారు. ఆయన నిత్యం ప్రజల వెంటే ఉన్నారు. కొత్తగూడెంలో అనేక కాలనీలను నిర్మించి వేలాదిమందికి ఇంటి సౌకర్యం కల్పించారు. దాదాపు 35 నుంచి 40 అసంఘటితరంగ కార్మికుల సంఘాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల రంగంలో కమ్యూనిస్టులు కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్, ఇతర పార్టీల పొత్తుతోపాటు పైన పేర్కొన్న అన్ని వర్గాల ప్రజల మద్దతుతో విజేతగా అసెంబ్లీలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జరిగిన 2014 ఎన్నికల్లోను, తర్వాత 2018 ఎన్నికల్లోనూ అసలు అసెంబ్లీలో ప్రాతినిధ్యమే లేని పరిస్థితి నుంచి ఇప్పుడు కాంగ్రెస్‌తో పొత్తుతో ఒకే ఒక్క సీటును సీపీఐ దక్కించుకున్నది. ఈ ఎన్నికల్లో సీపీఎం ఎవరితోను పొత్తు పెట్టుకోక ఒంటరిగా 19 నియోజక వర్గాల్లో పోటీ చేసి అన్నింటిలో డిపాజిట్లు కోల్పోయింది. మునుగోడు ఉపఎన్నికల్లో వారి మద్దతు తీసుకుని, ఆ తర్వాత వదిలేసి, కమ్యూనిస్టు పార్టీల పని అయిపోయిందని, వారు ప్రజల్లో లేరని హేళన చేసిన బీఆర్ఎస్ ఈ రోజు రాష్ట్రంలో అధికారం కోల్పోడానికి కారణం కొంతవరకూ కమ్యూనిస్టులే అంటే అతిశయోక్తి కాదు! కమ్యూనిస్ట్ పార్టీల ఆస్తిత్వాన్ని సవాల్ చేసినవారు కుప్పకూలిన దాఖలాలు కోకొల్లలు. కూనంనేని సాంబశివరావు ఒక్కడే అయినా, ఆయన నాలుగు కోట్ల ప్రజానీకం గొంతుగా ఉంటారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ఒకసారి సాంబశివరావు కొత్తగూడెం నుంచి శాసనసభకు వెళ్లారు. ఆయన గతంలో ఆనాటి విశాలాంధ్ర సంపాదకులు రాఘవాచారి శిక్షణలో జర్నలిజం ఓనమాలు నేర్చుకున్నారు. శాసనసభ్యులుగా ఉన్న కాలంలో లక్షా నలభై వేల ఎకరాల కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకొచ్చి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ కోసం శాసనసభ లోపలా బయటా పెద్దయెత్తున పోరాటం చేశారు. అసెంబ్లీలో సోంపేట కాల్పులకు వ్యతిరేకంగా, తెలంగాణ ఉద్యమ సమయంలో ట్యాంక్?బండ్ పైన విగ్రహాల కూల్చివేతకు వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రధాన పాత్ర వహిస్తూనే విశ్లేషణాత్మకంగా చేసిన ప్రసంగాలు ఇప్పటికీ గుర్తుంటాయి. సింగరేణి బొగ్గుగని కార్మికుల హక్కు కోసం పోరాడి వారి కోసం జైళ్లకు వెళ్ళిన నేతగా ఆయన కార్మికుల అభిమానాన్ని పొందారు. తెలంగాణ సాయుధ పోరాట ఘన చరిత్రకు వారసులుగా ఉన్న కమ్యూనిస్టులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత మరింత బలంగా పురోగమిస్తారని అందరూ భావించారు. మొదటి ఎన్నికల్లో ఉభయ కమ్యూనిస్టులకు చెరొక స్థానం వచ్చినప్పటికీ, ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా లభించకపోవడంతో కమ్యూనిస్టులు చట్టసభల్లో లేని లోటు సామాన్య ప్రజలకు స్పష్టంగా కనిపించింది. ఈ దశలోనే రాష్ట్ర రాజకీయాలు కింది నుంచి పైవరకు పార్టీ ఫిరాయింపులతో భ్రష్టు పట్టిపోయాయి. పాలకులు ప్రశ్నించే గొంతులను నులిమేశారు. హైదరాబాదులో నిరసన హక్కుకు చిహ్నంగా నిలిచిన ధర్నాచౌక్‌ను బందు చేశారు. సమ్మె హక్కులను కాలరాశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెను అణచివేసేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయినప్పటికీ ఆ కార్మికులకు కమ్యూనిస్టులు అండగా నిలిచారు. ఆ సమ్మెకు మద్దతుగా కూనంనేని సాంబశివరావు స్వయంగా ఆమరణ దీక్షకు దిగారు. రాష్ట్రంలో కార్మికుల హక్కులు కాలరాయబడకుండా ఉండేందుకు కమ్యూనిస్టులు సర్వం ధారపోశారు. ధర్నా చౌక్ పునరుద్ధరణకు మఖ్దూంభవన్‌లో దీక్షలు చేస్తూ కమ్యూనిస్టులు, ప్రజాతంత్ర శక్తులు, పార్టీలు ఇతర సంఘాలకు పోరాట వేదికగా నిలిచింది సీపీఐ. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేనప్పటికీ కమ్యూనిస్టులు చట్టసభల వెలుపల తమ పోరాటాలను ఏ మాత్రం తగ్గనీయలేదు. పేదల కోసం అనేక చోట్ల గుడిసెలు వేయించారు. వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి తదితర జిల్లాల్లో వేల సంఖ్యలో నిరుపేదలకు గుడిసెలు వేసేందుకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా సాంబశివరావు నాయకత్వంలో ఎర్రజెండా బాసటగా నిలిచింది. చివరకు రాష్ట్రంలో లౌకిక పునాదులను ధ్వంసం చేసేందుకు మోసపుటెత్తులతో దూసుకుపోతున్న బీజేపీకి కళ్ళెం వేసింది కూడా కమ్యూనిస్టు పార్టీనే. నాడు మునుగోడు ఉపఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ తీసుకున్న నిర్ణయంతో మతోన్మాద శక్తులకు ముకుతాడుపడింది. ఉప ఎన్నికల్లో పాలక పార్టీకి మద్దతు ఇచ్చినప్పటికీ కమ్యూనిస్టు పార్టీ తన పోరాట బాటను విడవలేదు. గుడిసె వాసుల పోరాటం, ఆశ, అంగన్‌వాడి, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమ్మెలు, ఉద్యమాలకు వెన్నుదన్నుగా నిలిచింది. ప్రజాస్వామిక వాదులు, మేధావులు, ప్రొఫెసర్లు, రచయితలపై ఉపా, దేశద్రోహ చట్టాలను పెట్టి వారిని అణచివేసేందుకు ప్రయత్నించినప్పుడు కమ్యూనిస్టులే వారికి అండగా నిలిచారు. ఒకవైపు దేశాన్ని మతోన్మాదం కబళిస్తూ, నిరంకుశ పాలకులు చెలరేగిపోతున్న సమయంలో పార్లమెంటులో, అసెంబ్లీలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకపోవడం పెద్దలోటు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పోరాటాల ద్వారా ప్రజల సమస్యలను, హక్కులను ప్రధాన స్రవంతిలో వినిపించడం ఒక భాగమైతే, చట్టసభల్లో అందుకు అనుగుణమైన చట్టాలను తీసుకురావడం, ఉన్న చట్టాలను కోల్పోకుండా బలమైన వాణిని వినిపించడంలో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం అత్యవసరం. ధనబలం, కండబలం, మద్యంతో మకిలిపట్టిన ఎన్నికల విధానంలో కమ్యూనిస్టులు నెగ్గుకు రావడం సవాలుగా మారింది. అందుకే కూనంనేని సాంబశివరావు హైదరాబాదులో నిర్వహించిన మొదటి మీడియా సమావేశంలోనే, 'నేను శాసనసభలో కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేను మాత్రమే కాదు, అన్ని వామపక్ష పార్టీలకు, ప్రజాస్వామ్యవాదులకు, ప్రగతిశీల శక్తులందరికీ ప్రతినిధిని' అని ప్రకటించడం యావన్మందికీ ఆనందాన్ని కలిగించింది. కమ్యూనిస్టు పార్టీలు ఖతం అని ప్రచారం చేస్తూ, మతం విద్వేషాలు సృష్టించే వారికి కూనంనేని గెలుపు ఒక సవాల్. తెలంగాణలోనే కాదు, ఆంధ్రప్రదేశ్‌లోను కూనంనేని గెలుపుతో ఎర్రజెండా పార్టీలు, అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ప్రజల గొంతుకు అభినందనలు తెలిపారు. ధనస్వామ్యం, కార్పొరేట్ స్వామ్యాల ఉక్కు పిడికిలిలో ఎన్నికల రంగం నలిగిపోతున్న తరుణంలో ఎన్నికలలో దామాషా ప్రాతినిధ్యం కొరకు పోరుసల్పి దామాషా ఎన్నికల విధానాన్ని సాధిస్తే కమ్యూనిస్టుల వాణి చట్టసభల్లో మరింత ప్రతిధ్వనించగలదు. కమ్యూనిస్టులు లేని ప్రజాస్వామ్యం మనజాలదు. కమ్యూనిస్టులు తక్షణమే అధికారంలోకి రాలేకపోయినా ప్రజల తరఫున గొంతు వినిపించడంలో, పోరాటం చేయడంలో కమ్యూనిస్టుపార్టీలను మించి మరేపార్టీ ఉండదనడంలో అతిశయోక్తి లేదు. ప్రజల గొంతుకగా ఉంటానంటున్న కూనంనేనికి ఆల్ ది బెస్ట్!

# విజ్ఞాన వెలుగు సావిత్రిబాయి

అసమానతల సమాజంపై ధిక్కార స్వరాలై... అట్టడుగు వర్గాల జీవితాల్లో విజ్ఞానాన్ని నింపడానికి సర్వస్వం త్యాగం చేసిన దంపతులు జ్యోతిరావు ఫూల సావిత్రిబాయి ఫూలే. వారి విశేష కృషి వల్లే నేడు ఈ సమాజంలో ప్రతీ ఒక్కరూ అక్షరాలు నేర్చుకోగలుగుతున్నారు. భర్త అడుగుజాడల్లో నడిచి సంఘంలో జరుగుతున్న అనేక అణచివేతలను ఎదురించిన దీశాలి సావిత్రిబాయి. ఆమె మహారాష్ట్రలోని నతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో 1831 జనవరి 3న ఒక రైతు కుటుంబంలో జన్మించింది. సావిత్రి బాయి కుటుంబానికి తెలంగాణ ప్రాంతంతో బంధుత్వం ఉంది. వీరి బంధువులు నిజామాబాద్ జిల్లాలో, అదిలాబాద్ చుట్టుపక్కల ఉన్నారు. బోధన్ ప్రాంతపు మున్నూరుకాపులు వీరికి చుట్టాలు. సావిత్రి 1840లో జ్యోతిరావు ఫూలేను వివాహమాడింది. నిరక్షరాస్యురాలైన ఆమెకు భర్తే మొదటి గురువు. ఆయన ప్రోత్సాహంతోనే ఇంట్లోనే విద్యావంతురాలైంది. అహ్మద్‌నగర్‌లో ఉపాధ్యాయ శిక్షణ పొంది 1848లో భర్తతో కలిసి అట్టడుగు కులాల బాలికల కోసం పుణేలో మొదటి పాఠశాలను ప్రారంభించింది. ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవర్ణాలకు నచ్చలేదు. దీంతో ఆమెపై వేధింపులకు, భౌతికదాడులకు పూనుకున్నారు. పాఠశాలకు నడిచే దారిలో ఆమెపై బురద చల్లడం, రాళ్లు విసరడం, అసభ్య పదజాలాన్ని వాడటం వంటివి చేసేవారు.



బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేది. ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేది. అయినా రోజూ వేధింపులకు విసిగి ఒకరోజు ఒకడి చెంప పగుల కొట్టింది. 1849లో ఫూలే, సావిత్రీబాయి దంపతులు గృహ బహిష్కారానికి గురయ్యారు. ఈ దంపతులు వారి జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారు. ఆమె మానవ హక్కుల గురించి ఇతర సామాజిక సమస్యల గురించి స్త్రీలను చైతన్యపరచడానికి 1852లో మహిళా సేవామండల్‌ను కూడా స్థాపించింది. జెండర్ సమస్యలకు తోడుగా, కుల, పితృస్వామ్య వ్యవస్థల అణచివేతకు వ్యతిరేకంగా స్త్రీల సాధికారిత కోసం ఈ సంస్థ కృషి చేసింది. మహిళా హక్కులే మానవ హక్కులని తొలిసారిగా నినదించినది సావిత్రిబాయి ఫూలే. అసత్యాలతో, అగ్రవర్ణ దురహంకారపు నిచ్చెనమెట్ల కులవ్యవస్థగా నిర్మాణమైన సమాజంలో సత్యాన్ని శోధించడానికి 1873లో భర్తతో కలసి 'సత్యశోధక్ సమాజ్'ను ప్రారంభించి బాల్యవివాహలకు, మూడనమ్మకాలకు, సతీసహగమనానికి వ్యతిరేకంగా, వితంతువుల పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మణిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. బాల్యంలోనే వైధవ్యాన్ని అనుభవించే ఎంతో మంది ఆడపిల్లలకు అన్నం పెట్టి ఆశ్రయం కల్పించారు. గర్భవతులైన వారికి పురుళ్లు పోసి వారి కళ్లల్లో వెలుగు చూసారు. అలా పురుడు పోసుకుని తన వద్దేవదిలేసి పోయిన ఓ బిడ్డను అక్కున చేర్చుకున్నారు. యశ్వంత్‌గా నామకరణం చేసి తమ ఆశయాలకు, ఆకాంక్షలకు అనుగుణంగా పెంచి పెద్ద చేసారు. వితంతువులకు శిరోముండనం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు సావిత్రిబాయి. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870లో ఒకసారి 1896లో మరోసారి దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు కరువు వాతపడిన కుటుంబాలలోని అనాథ బాలలను దాదాపు 2,000 మందిని అక్కున చేర్చుకున్నారు. తమ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రారంభించారు.

## ఇష్టా రాజ్యంగా అనుమతులు లేకుండా మైనింగ్ పేరుతో వసూలు



పోరుమామిళ్ల మండలంబ ప్రజా పాలన ప్రతినిధి: కడప జిల్లా పోరుమామిళ్ల మండలం పోరుమామిళ్లలో ఇళ్ల స్థలాల నిర్మాణ అవసరాలను దృష్టిలో పెట్టుకొని మైనింగ్ పేరుతో భారీ మొత్తంలో లక్షల్లో సొమ్ము చేసుకున్న పోరుమామిళ్ల జెసిపి యజమానులు ఈ మట్టి తోలకాలు అనుమతులు విషయంలో రెవిన్యూ అధికారులను వివరణ అడగగా మా దృష్టికి రాలేదు. మైనింగ్ విషయమే తెలియదన్నారు వారు మాట్లాడుతూ మా దృష్టికి వస్తే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు మట్టి తోలకాలలో ఒకరు మైనింగ్ వెళ్ళమని మరొకరు జెసిపి అనేవారు మాకు ప్రభుత్వం అనుమతులు ఉన్నాయని ఇష్టరాజ్యంగా అనుమతులు లేకుండా మైనింగ్ అధికారులు అంటూ నోటి మాటలతో బకాయిస్తూ సహజంగా ఏర్పడిన కొండలను తిప్పలను రాత్రి అనక పగలనకా తాము ఇష్టం వచ్చిన విధముగా అక్రమంగా మట్టిని త్రవేస్తున్నారు దాదాపు 50 నుండి 60 లక్షల రూపాయలు ట్రాక్టర్ దగ్గర ఒక ట్రిప్ కు 250రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నట్లు ఇరు వర్గాల నుండి అందుతున్న సమాచారం ఇంత పెద్ద మొత్తంలో అక్రమంగా మట్టిని తరలింపు కార్యక్రమాలు జరుగుతున్న రెవిన్యూ అధికారులు మట్టి తరలిస్తున్న వారి పైన చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని మరికొందరు ప్రకృతి కాపాడుకోవాలని కొంతమంది వ్యక్తులు తెలియజేస్తున్నారు కావున వారి పైన పై ప్రభుత్వ అధికారులు కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నారు లేని పక్షంలో ప్రభుత్వ ఆఫీసులను ముట్టడిస్తామని ప్రజలు తెలియజేస్తున్నారు

## మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన



బద్వేల్ ప్రజా పాలన ప్రతినిధి : బద్వేల్ మండల మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలియజేసిన మున్సిపల్ కార్మికులు,బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు బద్వేల్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట చెవులో పువ్వులు పెట్టుకొని నిరసన తెలిపిన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘ కార్మికులు ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జగన్మోహన్ రెడ్డి గారు గతంలో అధికారంలోకి రాకముందు అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అంటూ అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ అనే భేదాభిప్రాయాలు చూడకుండా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే ప్రతి కార్మికుని పర్మినెంట్ చేస్తానని ఈరోజు నిత్యవసర వస్తువుల ధరలకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన నిర్ణయాలు మేరకు 26000 వేతనం ఇస్తూ సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని వారు అన్నారు రాష్ట్రంలో మురికి చెత్త డ్రైనేజీ కాలువలు వీధిలైట్లు నీళ్ల సౌకర్యాన్ని అన్ని రకాలుగా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎవరైనా ఉన్నారు అంటే అది మున్సిపల్ కార్మికులేనని ఇలాంటి పని చేస్తున్న కార్మికులకు చాలీచాలని వేతనాలతో చాలా దుర్భరంగా బ్రతుకుతున్నారని అన్నారు కార్మిక నాయకులని చర్చలకు పిలుపునిచ్చి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు లేని యెడల సమ్మెను ఉధృతం చేస్తామని రాబోయే ప్రజా అనారోగ్య లకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య సీనియర్ నాయకులు సురేష్ బాబు సింగ్ జేవీ రమణారావు వెంకటరెడ్డి ఆదినారాయణ నరసింహులు శీను శ్రీనివాసరాజు శ్రీనివాసులు తదితర కార్మికులు పాల్గొన్నారు,

## భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత సావిత్రిబాయి పూలే



ప్రజాపాలన ప్రతినిధి బద్వేలు : భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ రాజ్యాధికార సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య పేర్కొన్నారు బుధవారం నాడు బద్వేల్ పట్టణంలోని ఆర్షం ఉన్నత పాఠశాలలో



ప్రధానోపాధ్యాయులు చిన్నప్ప అధ్యక్షతన జ్యోతిరావు పూలే సతీమణి సావిత్రిబాయి పూలే 193 జయంతి కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక విద్య ఆధునిక కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి విద్యను అందించిన ఉద్దేశ్యంతో మొట్ట మొదటిసారిగా పాఠశాలను స్థాపించి మహిళలకు విద్యను అందించిన ప్రధాతనే అన్నారు ఆమె నేర్పించిన విద్యతోనే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని మహిళలు సైతం చదువులో ముందున్నారని మొట్టమొదటిసారి మహిళలకు చదువు కావాలని గట్టిగా కోరి పాఠశాలలు స్థాపించిన ఘనత ఆమెదే అన్నారు ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే ఆశే సాధన సమితి అధ్యక్షులు గురుమూర్తి దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పడిగ వెంకటరమణ దళిత నాయకులు ప్రసాద్ ఆవాజ్ కమిటీ నాయకులు సత్తార్ బీసీ నాయకులు కొలువులు వెంకటరమణ కృష్ణ ఉపాధ్యాయులు డేవిడ్ ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు పాల్గొని రిటైర్డ్ డిప్యూటీ తాసిల్దార్ కత్తి బ్రహ్మయ్య మాట్లాడుతూ బాలికలు సావిత్రి ఆదర్శంగా తీసుకోవాలని బాగా చదివి మంచి పేరు తేవాలని కోరారు.

## పంట నమోదు రైతులకు తప్పనిసరి : ఏఈఓ ఓబయ్య





గోపవరం మండలం ప్రజాపాలన ప్రతినిధి : గోపవరం మండలం రాచాయపేట సచివాలయ పరిధి లోని రైతు భరోసాకు ప్రతి రైతు ఈ-పంట నమోదు చేపించుకోవాలని ఇది ప్రతి సంవత్సరం, ప్రతి సీజన్ కు చేయుంచుకోవాలని రైతు భరోసా కేంద్రం ఇంచార్జి ఓబయ్య తెలిపారు, కొంత మంది రైతులు పంట వేసి కూడా పంట నమోదు చేపించుకోవడం లేదని తద్వారా ప్రభ్యత్వ పథకాలను అనగా పంట నష్ట పరిహారం, ధాన్యం కొనుగోలు, పంటల భీమా, రైతు రుణమాఫీ తదితర పథకాలను కోల్పోపోతారన్నారు అలాగే నానో యూరియా, యూరియా అందుబాటులో ఉందిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు, పంట వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేపించువాలని, అలాగే ఈకెవైసి కూడా చేపించుకోవాలని అయన తెలియజేసారు.

## ధీరవనిత సావిత్రిబాయి పూలే: డాక్టర్ రాజ్యలక్ష్మి



నరసాపురం, జనవరి 3 (ప్రజాపాలన ప్రతినిధి) : మొట్టమొదటి ఆధునిక ఉపాధ్యాయిని, రచయిత్రి, సామాజిక విద్యా విప్లవకారిణి, సృజనశీలి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె జయంతి వేడుకలను బుధవారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఇంటర్నేషనల్ యునైటెడ్ కాపు వనిత క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, యునైటెడ్ కాపు వనిత క్లబ్ రీజనల్ చైర్ పర్సన్ డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమని అన్నారు. మూఢనమ్మకాలను, చాందస భావాలను అధిగమించి మహిళలు తమ కాళ్ళమీద తాము నిలబడటానికి విద్య ఎంతో అవసరమని భావించి ప్రతి ఒక్కరికి తెలియచెప్పి తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో ఎంతోమంది మహిళల జీవితాలకు వెలుగు నిచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని డాక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. ప్రతి ఒక్క మహిళ ఈ దీరవనితను ఆదర్శంగా తీసుకుని జీవితాన్ని కొనసాగించాలని ఆమె ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ పుప్పాల ఉమామహేశ్వరి, సెక్రటరీ బండి నాగవెంకట స్వర్ణలత, ట్రెజరర్ రంగినీడి భరణి, వైస్ ప్రెసిడెంట్ పుప్పాల ఉషాకమల, జాయింట్ సెక్రెటరీ తోట భారతి, అరుణ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినిలు పాల్గొన్నారు

## విశ్వసనీయతకు అర్థం చెబుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం వైయస్ జగన్

### చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి




చీరాల, జనవరి 03, ప్రజాపాలన : విశ్వసనీయతకు అర్థం చెబుతూ, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం వైయస్జగన్, మళ్లీ ముఖ్యమంత్రిగా రావాలని, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. చీరాల ఎన్.ఆర్.అండ్ పి.యం.హైస్కూల్ ఆవరణలోని, ఓపెన్ ఎయిర్ థియేటర్ లో, వైఎస్సార్ పింఛన్ పంపిణీ కార్యక్రమం అత్యంత కోలాహలంగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి మాట్లాడుతూ, కొత్తగా మంజూరైన పెన్షన్లతో కలిపి, చీరాల మున్సిపల్ పరిధిలో, 7455 మంది లబ్ధిదారులకు అక్షరాల రెండు కోట్ల ఏడు లక్షల రూపాయలు ప్రతినెలా, నేరుగా లబ్ధిదారుని చేతికి అందుతుందన్నారు. విశ్వసనీయతకు అర్థం చెబుతూ, సీఎం వైయస్ జగన్ మాట ఇచ్చినట్టే, పెన్షన్లను క్రమంగా రూ.3 వేలవరకు పెంచుతామని, ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఈసారి కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డియే సీఎం కావాలన్న ఆకాంక్ష ను వ్యక్తం చేశారు. పెంచిన పెన్షన్లను లబ్ధిదారులకు, చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్లు బొనిగల జైసన్ బాబు, శిఖాకొల్లి రామ సుబ్బులు, రాష్ట్ర మహిళా విభాగ జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత రాజశేఖర్, రాష్ట్ర యూత్ సెక్రటరీ యాతం మేరీ బాబు, జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు చీమకుర్తి బాలకృష్ణ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సల్లూరి అనిల్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండ్రు బాబ్జీ, వైస్ ప్రెసిడెంట్ మొగిలి బాబ్జీ, జనరల్ సెక్రటరీ చిలుకోటి శ్రీనివాస రావు, ట్రెజరర్ మేడూరి శివ, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, కోఆప్షన్ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మునిసిపల్ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.





















**కావలెను**

స్నేహ గ్రూప్ విజయవాడ, గుంటూరు, వైజాగ్ హైదరాబాద్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను.
నెలకు రూ.15,000/- జీతం,
ట్రావెలింగ్ అలవెన్సు, ఇన్సెంటివ్ ఇవ్వబడును.
ఆసక్తి గలవారు మీ వివరాలని
ఈ క్రింది నెంబర్ కి వాట్సాప్ చేయగలరు.
7660027683, 91549 58315

# ట్రబుల్ షూటర్ కే ట్రబుల్స్...

కాకినాడ, జనవరి 3, టీడీపీలో ట్రబుల్ షూటర్, చాణక్యునిగా ముద్ర ఉన్న ఆర్థిక శాఖ మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు ఇలాఖాలో వివాదాలు నివురుగప్పిన నిప్పులా మారాయని తేలిపోయింది. తుని నియోజకవర్గ ఇంఛార్జీ బాధ్యతలు రామకృష్ణుడు కుమార్తె దివ్యకు అప్పగించింది పార్టీ అధిష్టానం. ఇదిలా ఉంటే నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామకృష్ణుడు, దివ్య వేదికపైనే ఉండగానే అక్కడకు విచ్చేసిన రామకృష్ణుడు చిన్నాన్న కుమారుడు యనమల కృష్ణుడు, రామకృష్ణుడు అన్న యనమల నాగేశ్వరరావు కుమారుడ రాజేష్ వర్గీయులు బాహాబాహీలకు దిగడం చర్చనీయాంశం అయ్యింది. ఇంతవరకు యనమల కుటుంబంలో ఉన్న విభేధాలు నివురుగప్పిన నిప్పులా ఉండగా ఇప్పుడు ఒకే వేదిక వద్ద వాగ్వాదాలకు దారి తీయడంతో ఒక్కసారిగా బట్టబయలయ్యాయి.నూతన సంవత్సర వేడుకల్లో



భాగంగా శుభాకాంక్షలు తెలిపేందుకు విచ్చేసే పార్టీ నాయకులు, కార్యకర్తల కోసం వేదికను కాకినాడ జిల్లా తుని మండలం ఎస్.అన్నవరం శివారు గెడ్లవీడులో ఏర్పాటు చేశారు. యనమల రామకృష్ణుడు, ఆయన కుమార్తె దివ్య(నియోజకవర్గ ఇంచార్జ్) వేదికపై ఉండగా పార్టీ నాయకులు, కార్యకర్తలు వరుస క్రమంలో వెళ్లి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొంత సమయానికి దివ్య వేదిక నుంచి దిగి వెళ్లిపోయారు. అయితే అక్కడకు తొండంగి మండలం నుంచి తన అనుచరులతో కలిసి యనమల రాజేష్ వచ్చి క్యూలైన్ నుంచి కాకుండా నేరుగా వేదికపైనున్న రామకృష్ణుడ్ని కలిసేందుకు వెళ్తుండగా కృష్ణుడు వర్గీయులు అడ్డుకుని వరుసగా రావాలని సూచించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన రాజేష్ వర్గీయులు ముందుకు చొచ్చుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలోనే రాజేష్ వర్గీయులు, కృష్ణుడు వర్గీయులకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఇది కాస్త ముదిరి ఒకరిపై ఒకరు పిడిగుద్దులు కురిపించుకునే వరకూ వెళ్లింది. పరిస్థితిని గమనించిన రామకృష్ణుడు, యనమల కృష్ణుడు ఇరు వర్గాల వారిని మందలించి అక్కడి నుంచి పంపిచేశారు. తుని నియోజకవర్గం అనగానే టీడీపీలో యనమల కుటుంబం పాత్రే కీలకంగా కనిపిస్తుంది. అయితే ప్రత్యక్ష ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు పోటీ చేయడం మానేశాక ఆయన తండ్రి సోదరుని కుమారుడు అయిన యనమల కృష్ణుదుని రంగంలోకి దింపారు. 2014లో యనమల కృష్ణుడు టీడీపీ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2019 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అయితే తుని నియోజకవర్గంలో గత 40 ఏళ్లుగా యనమల రామకృష్ణుడు తిరుగులేని నేతగా వ్యవహరించగా ఆయన స్థానంలో కృష్ణుడు నియోజకవర్గ ఇంఛార్జీగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే ఆయన స్థానంలో దివ్యను ఇంఛార్జీగా నియమించడంతో కృష్ణుడు వర్గీయులు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. కొంత కాలం క్రితం ఓ ఆడియో కూడా వైరల్ అయ్యింది. 40 ఏళ్ల పాటు రామకృష్ణుడి విజయం కోసం పాటుపడితే ఇప్పుడు కుమార్తెను దింపి తనకు అన్యాయం చేస్తారా..? దీనిపై ప్రశ్నించాలన్నది సారాంశం..

అయితే చంద్రబాబు సోదరులిద్దరినీ పిలిపించి పరిస్థితి చక్కదిద్దారు. దివ్య గెలుపు కోసం కృషి చేస్తామని కృష్ణుడు మీడియా వేదికగా తెలిపారు.

## లారీ ప్రమాదంలోడ్రైవర్ మృతి

నెల్లూరు వెంకటగిరి కాంపాళ్లెం రాపురు క్రాస్ వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగివున్న లారీని వెనక నుండి ఉల్లిపాయల లోడుతో తిరుపతి వైపు వెళ్తున్న మరో లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో క్యాబిన్ లొనే ఇరుక్కుని డ్రైవర్ మృతి మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు జేసిబిల సాయంతో డ్రైవర్ మృతదేహాన్ని బయటికి తీసారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు

## జగ్గంపేట వైకాపా టికెట్ తోట నరసింహం కేటాయింపు.



గోకవరం ప్రజా పాలన జనవరి3 : రానున్న శాసన సభ్య ఎన్నికల్లో జగ్గంపేట నియోజవర్గం నుండి వైకాపా టికెట్ మాజీ మంత్రి తోట నరసి ంహంకు ఖరారు అయినట్లు మం గళవారం రాత్రి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అధికారంగా వెల్లడించారు. అధిష్టానం వైకాపా టికెట్ తోట నరసింహం కు కేటాయించడం పట్ల పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. తోట నరసింహంకు టిక్కెట్ ఇవ్వడం పట్ల ఎంపీపీ సుంకరశ్రీవల్లి వీరబాబు, ఉభయగోదావరి జిల్లాల ఎస్సీ సెల్ జోనల్ ఇంచార్జ్ గుల్లా ఏడుకొండలు, వైకాపా ఎస్సీ సెల్ కార్యదర్శి వరసాల ప్రసాద్, వైకాపా పార్టీ మండల కన్వీనర్ పాటి రాంబాబు పలువురుసర్పంచులు ,ఎంపీటీసీలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## భారీగా తగ్గిన రబీ సాగు

ఏలూరు, జనవరి 3, రబీ సేద్యం కూడా తరుగులోనే ఉంది. డిసెంబర్ ఆఖరొచ్చినా సాగు సాగట్లేదు. ఇప్పటికి కావాల్సిన సాధారణ సాగు విస్తీర్ణంలో పదకొండు లక్షల ఎకరాలు తక్కువ నమోదైంది. వరి, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, నూనెగింజలు, అన్నీ తక్కువే సాగయ్యాయి. కరువు, వర్షాభావం, డ్రైస్పెల్స్ మూలంగా ఈ తడవ ఖరీఫ్‌లో పాతిక లక్షల ఎకరాలు సేద్యం లేక బీడు పడ్డాయి. సాగైన పంటలూ దెబ్బతిన్నాయి. ఇదే సమయంలో వచ్చిన మిచౌంగ్ తుపాను పండిన కాస్తంత పంటనూ ఊడ్చేసింది. ఖరీఫ్ నష్టాల నుంచి బయట పడేందుకు రైతాంగం రబీ పంటలపై ఎంతో ఆశలు పెట్టుకున్నారు. ప్రాజెక్టుల్లో నీటి కొరత కారణంగా సాగుకు నీరివ్వబోమని చాలా చోట్ల ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యామ్నాయ, ఆరుతడి పంటలు వేయాలని సూచించింది. సబ్సిడీపై విత్తనాలిస్తామని హామీ ఇచ్చింది. అయినప్పటికీ రబీ సాగులో అంతగా పురోగతి లేదు.రాష్ట్రంలో రబీ సాధారణ సాగు విస్తీర్ణం 56 లక్షల ఎకరాలు కాగా డిసెంబర్ 27 వరకు 19 లక్షల ఎకరాల్లోనే పంటలు సాగయ్యాయి. సీజన్ నార్మల్‌లో 34 శాతమే సాగు నమోదైంది. కాగా ఈపాటికి సాగు కావాల్సిన విస్తీర్ణం 30.87 లక్షల ఎకరాలు. ఆ ప్రకారం చూస్తే 62 శాతం పంటలు సాగయ్యాయి. కాగా నిరుడు ఇదే సమయానికి 26.50 లక్షల ఎకరాల్లో పంటలు వేశారు. గతేడాది కంటే ఈ మారు ఏడు లక్షల ఎకరాల్లో సాగు తగ్గింది. రబీలో ఆహార ధాన్యాలు ఎక్కువ వేస్తారు. వరి, శనగ, మినుము, మొక్కజొన్న, పెసర, జొన్న సాగు అధికం. ఈ పంటలు సైతం తగ్గాయి. వరి 15 శాతం, శనగలు 51 శాతం, మినుములు 44 శాతం, పెసలు 22 శాతం, మొక్కజొన్న 33 శాతం, జొన్నలు 52 శాతం సాగయ్యాయి. వాణిజ్యపంట పొగాకు ఈ తడవ కొంత వరకు బానే పడింది. ఇప్పటికి 92 శాతం వేశారు. రబీ కాలం అక్టోబర్ నుంచి మొదలైంది. ఇప్పటికి మూడు మాసాల సమయం పూర్తయింది. రబీ పంటలకు ఇదే అదను. సరిగ్గా ఇప్పుడే వర్షాభావం తిష్టవేసింది. మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రబీ పంటలు దెబ్బతిన్నాయి. రైతులు తిరిగి విత్తుకోవాల్సి వచ్చింది. సాధారణంగా రబీ సాగులో సింహభాగం డిసెంబర్‌తోనే ముగుస్తుంది. వరి, మరికొన్ని పంటలు జనవరి, ఫిబ్రవరిలో సాగవుతాయి. నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కేవలం వరి నాట్లు మాత్రమే మార్చి రెండవ వారం వరకు పడతాయి. ప్రస్తుతం నెలకొన్న ధోరణి చూస్తుంటే రబీలో సైతం సాధారణ సాగును చేరే అవకాశాలు తక్కువగానే కనిపిస్తున్నాయి.

## కోడి పందాల నిర్వహణకు రెడీ



కాకినాడ, జనవరి 3,ప్రజాపాలన ప్రతినిధి : సంక్రాంతి పండగ నేపథ్యంలో ఈ ఏడాది కూడా జూదరులు కోడిపందేల నిర్వహణకు సై అంటున్నారు. ఎన్నికల సంవత్సరం కావడంతో రాజకీయ బరులు రెడీ అవుతున్నాయి. గతేడాది మాదిరిగానే ఎక్కడికక్కడ బరులు సిద్ధమవుతున్నాయి. ఈ మేరకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఇప్పటికే కొన్నిచోట్ల భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అధికార పార్టీ నేతల సమక్షంలో ఈ పందేల నిర్వహణకు ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఇప్పటికే కొందరు స్థానిక ఎంఎల్ఎలు, నేతల నుంచి నిర్వాహకులు అన్ని రకాలుగా మద్దతు తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. బరులకు సంబంధించి భారీ మొత్తంలో మామూళ్లు కూడా సమర్పించుకున్నట్టు వార్తలు వినివిస్తున్నాయి. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఐ.పోలవరం, కాట్రేనికోన, మలికిపురం, సఖినేటిపల్లి, పి.గన్నవరం, రావులపాలెంలో ఈ ఏడాది భారీ బరుల ఏర్పాటుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే వీటికి అనువైన స్థలాలను నిర్వాహకులు ఎంపిక చేసుకునే పనిలో ఉన్నట్టు సమాచారం. కాకినాడ జిల్లాలో పిఠాపురం, గొల్లప్రోలు, తుని, ప్రత్తిపాడు, పెద్దాపురం, జగ్గంపేట, తొండంగి, కరప, కాజులూరు మండలాలు, తూర్పుగోదావరి జిల్లాలో నిడదవోలు, కొవ్వూరు, గోకవరం, రాయవరం తదితర ప్రాంతాల్లో బరుల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. నూతన సంవత్సర వేడుకలు కూడా కొన్ని ఈ బరుల ప్రాంతాల్లోనే ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు అనుమతులు తీసుకున్నట్టు సమాచారం.సంక్రాంతి పండగ మూడు రోజులూ పలు ప్రాంతాల్లో ఫ్లడ్ లైట్ల వెలుతురులో కూడా కోడిపందాలు జోరుగా సాగుతాయి. ఒక్కో బరి వద్ద రోజుకి 20 రౌండ్లలో కోడి పందేలు జరుపుతారు. ఒక్కో రౌండ్‌కు చిన్న బరుల్లో రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు, పెద్ద బరుల్లో రూ.5 నుంచి 20 లక్షలు, రాష్ట్ర స్థాయి బరుల్లో రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్లు చేతులు మారతాయి. గత సంక్రాంతికి రూ. 250.కోట్లకుపైగా నగదు చేతులు మారింది. గత సంక్రాంతికి భీమవరం, కోనసీమ జిల్లా, హైదరాబాద్, బెంగళూరు, తిరుపతి, విశాఖ తదితర ప్రాంతాల నుంచి సైతం పందేల్లో పాల్గొనేందుకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాకినాడ రూరల్, తాళ్లరేవు బరుల వద్దకు ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, సినీనటులు హాజరై పందేల్లో పాల్గొన్నారు.సంక్రాంతి సందర్భంగా పందెం కోళ్ల అమ్మకాలు ఇప్పటికే ఊపందుకున్నాయి. ఎక్కువగా జగ్గంపేట, ఏలేశ్వరం, కోటనందూరు, కోనసీమలో రావులపాలెం, ఐ.పోలవరం, కాట్రేనికోన, తూర్పుగోదావరిలో నిడదవోలు, కొవ్వూరుల్లో ఎక్కువగా పందెం కోళ్ల పెంపకందారులు ఉన్నారు. ఎనిమిది నెలల క్రితం నుంచే ఈ కోళ్ల పెంపకంలో వారు బిజీ అయ్యారు. ప్రస్తుతం సీజన్ కావడంతో కోళ్లను విక్రయిస్తున్నారు. ఒక్కో పందెం కోడి రూ.10 వేల నుంచి రూ.లక్ష వరకూ విలువ చేసేవి ఉన్నాయని పెంపకందారులు చెబుతున్నారు. ఈ సీజన్‌లోనే ఎక్కువగా కోళ్లు అమ్మకాలు ఉంటాయని, తమ వద్దకు రాజకీయ నాయకులు సైతం పందెం కోళ్ల కోసం వస్తుంటారని నిర్వాహకులు చెబుతున్నారు.

## జగ్గంపేట వైకాపా ఇన్చార్జిగా తోట నరసింహం

### సంబరాలు జరుపుకున్న పార్టీ నేతలు

జగ్గంపేట కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జిగా తోట నరసింహం పేరును అధికారికంగా మంత్రి బొత్స సత్యనారాయణ ప్రకటించడంతో జగ్గంపేటలో వైసీపీ నేతలు సంబరాలు జరుపుకున్నారు..మంగళవారం రాత్రి జగ్గంపేట మెయిన్ రోడ్ లో ఉన్న వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్వీట్స్ పంపిణీ చేసి, భారీ బాణసంచా కాలుస్తూ హర్షం వ్యక్తం చేశారు. వైసీపీ నేత అత్తులూరి సాయిబాబా మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి తోట నరసింహం కు జగ్గంపేట ఇన్చార్జి ప్రకటించడం జగన్ కు కృతజ్ఞతలు తెలిపారు. 2024 లో వైసీపీ విజయానికి కార్యకర్తలు అందరి సమిష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు. మరోసారి జగన్ ను ఏపీ ముఖ్యమంత్రిగా చేస్తామన్నారు. జగ్గంపేట నియోజకవర్గం లో వైసీపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కిర్లంపూడి మండలం వీరవరం గ్రామంలోని తోట నరసింహం స్వగృహానికి పెద్ద ఎత్తున వైసిపి నాయకులు, కార్యకర్తలు, నరసింహ అభిమానులు చేరుకుని ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అటు కొడుకు..ఇటు కూతురు



కడప, జనవరి 3,: వైఎస్ విజయమ్మ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటున్నారు.కుటుంబంలో జరుగుతున్న వ్యవహారాలతో సతమతమవుతున్నారు. కుమారుడు జగన్ వైపు ఉండాలా? కుమార్తె షర్మిల వెంట నడవాలా? అన్నది తెలియక సందిగ్ధంలో పడ్డారు. రాజశేఖర్ రెడ్డి బతికున్నంత కాలం ఆయనతో వేదికలు పంచుకోవడమే తప్ప.. ఏనాడు రాజకీయాలు చేసిన దాఖలాలు లేవు. ఆయన అకాల మరణంతో కుమారుడు జగన్ రాజకీయ భవిష్యత్తు కోసం బయటకు రావాల్సి వచ్చింది. అటు కుమార్తె తెలంగాణలో పార్టీ పెట్టడంతో ఆమె వెంట నడవాల్సి వచ్చింది. అయితే షర్మిల యూటర్న్ తీసుకోవడంతో ఎవరు వైపు నిలవాలా అని.. నడిరోడ్డుపై విజయమ్మ నిలబడ్డారు.వైసిపి ఆవిర్భావం నుంచి ఆ పార్టీ గౌరవ అధ్యక్షురాలిగా వైఎస్ విజయమ్మ కొనసాగారు. అయితే రెండేళ్ల కిందట ఆ పదవి నుంచి తప్పుకున్నారు. ఏపీలో తన కుమారుడు జగన్ అనుకున్నది సాధించారని.. ఇప్పుడు ప్రజలు అండగా ఉన్నారని.. అందుకే నేను విడిచిపెట్టిన పరవాలేదని చెప్పి గౌరవ అధ్యక్షురాలి పదవికి రాజీనామా చేశారు. రెండు రాష్ట్రాల్లో ఇద్దరు బిడ్డలు రాజకీయం చేస్తారని.. ఒకరిపై ఒకరు పోటీ చేయరని క్లారిటీ ఇచ్చారు. కానీ అలాంటి పరిస్థితి లేదని తాజాగా తేలిపోయింది. ఇప్పుడు ఒకరిపై ఒకరు కత్తులు దూసుకునేందుకు సిద్ధపడ్డారు. దీంతో ఎటువైపు వెళ్ళాలో తెలియడం లేదు విజయమ్మకు. ఆమె రాజకీయంగా బయటకు రాకపోవచ్చు కానీ.. షర్మిల తో మాత్రం ఉండే అవకాశం ఉంది. అయితే ఆమె ఎలా చూసుకున్నా షర్మిల వైపు మొగ్గు చూపే పరిస్థితులు మాత్రం కనిపిస్తున్నాయి.రాజశేఖర్ రెడ్డి అకాల మరణంతో జగన్ కు సీఎం పోస్టు ఇప్పించాలని విజయమ్మ ప్రయత్నించారు. అగ్ర నాయకురాలు సోనియా గాంధీ కి కలిసి విజ్ఞప్తి చేశారు. కానీ ఆమె నుంచి సానుకూలత రాలేదు. దీంతో జగన్ వైసీపీని ఏర్పాటు చేశారు. హై కమాండ్ ఆగ్రహానికి గురయ్యారు. జైలు జీవితం కూడా అనుభవించారు. ఆ సమయంలో విజయమ్మ కీలక పాత్ర పోషించారు. పార్టీ గౌరవ అధ్యక్షురాలి పదవితో పాటు 2014 ఎన్నికల్లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి తప్పలేదు. అయినా సరే జగన్ ను వీడలేదు. గత ఎన్నికల ముందు రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి కుమారుడి కోసం మద్దతు కూడగట్టారు.

ప్రజల కోసం ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. ఆమె ఆకాంక్షకు అనుగుణంగా జగన్ అధికారంలోకి వచ్చారు. కానీ షర్మిల తో తలెత్తిన విభేదాలతో జగన్ కు విజయమ్మ దూరమయ్యారు. తాము ఒకటి తలిస్తే దైవం ఒకటి తలచినట్టు.. తెలంగాణ రాజకీయాల్లో షర్మిల రాణించలేకపోయారు. ఏపీకి రావాల్సిన అనివార్య పరిస్థితి ఎదురయ్యింది. దీంతో విజయం పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఒకవైపు అధికారంలో ఉన్న కుమారుడు.. మరోవైపు తన భర్త చివరి వరకు ప్రాతినిధ్యం వహించిన కాంగ్రెస్ లో కుమార్తె. దీంతో ఎటు వెళ్లాలో తెలియక విజయమ్మ మధనపడుతున్నారు. కొద్దిరోజులపాటు సైలెంట్ గా ఉంటారని తెలుస్తోంది.

## జాతీయ రహదారిని కమ్మేసిన పొగమంచు

జగ్గయ్యపేట జాతీయ రహదారి 65 నిపొగ మంచు కమ్మేసింది. విజయవాడ ట హైదరాబాద్ జాతీయ రహదారి పై తీవ్రంగా పొగమంచు ఆవరించింది. పొగ మంచు తీవ్రతకు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. లైట్లు వేసుకుని వాహనాలను నడుపుతున్నారు. పొగ మంచు తీవ్రత తో చిల్లకల్లు టోల్ ప్లాజా కనిపించకుండా మునిగిపోయింది. రహదారి కనిపించకపోవడంతో రోడ్డు పక్కన వాహనాలను నిలుపుతున్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో మాజీ మంత్రి సోమిరెడ్డి



నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలం దమ్మాయిపాలెం గ్రామంలో జరిగిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళుతూ ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సోమశిల జలాశయం ఆయకట్టు రెండో పంట పేరుతో సుమారు 30 టీఎంసీల నీటిని వృథా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి నీటిపారుదల శాఖ మంత్రి అయినా అంబటి రాంబాబు కనీసం వృధా అయిన నీటిపై ఒక్క సమీక్ష నిర్వహించకపోవడం విస్మయానికి గురి చేసిందన్నారు. తుఫాన్ గ్రామంతో అనేక గ్రామాలు విలవిలలాడితే నష్టపరిహారం చెల్లించడంలో గిరిజనులకు దళితులకు బీసీలకు పరిహారం అందలేదన్నారు. దళితులపై బీసీలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి కాపాట ప్రేమ తప్ప నిజమైన ప్రేమ లేదన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పై ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారని వైసీపీ ప్రభుత్వం పై ఘాటు విమర్శలు చేశారు.

# 100 రోజుల ప్లాన్ లో టీడీపీ...

విజయవాడ, జనవరి 3, తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టుంది. "రా... కదలిరా' పిలుపుతో 5 నుంచి జనంలోకి చంద్రబాబు వెళ్లనున్నారు. 5 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 22 పార్లమెంట్ల పరిధిలో భారీ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. టీడీపీ-జనసేన సంయుక్తంగా నిర్వహించే ఈ సభలకు చంద్రబాబుతో పాటు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హాజరవుతారు. టీడీపీ జనవరి నెల ఎన్నికల ప్రచార షెడ్యూల్ ను ఏపీ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. 4వ తేదీన పార్టీ జాతీయ కార్యాలయంలో చంద్రబాబు చేతులమీదుగా 'జయహో బీసీ' ప్రారంభం అవుతుంది. బీసీల్ని ఈ ప్రభుత్వం, జగన్ రెడ్డి ఎంత దారుణంగా వంచించారో, ఎంతగా వారిపై దమనకాండ సాగిస్తున్నారో ప్రతి బీసీ కుటుంబానికి తెలియచేసి బలహీనవర్గాల్లో చైతన్యమే లక్ష్యంగా టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తోంది. టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం ఆధ్వర్యంలోకార్మికుల్లో చైతన్యం తీసుకురావడమే ధ్యేయంగా త్వరలో రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేయనున్నారు. 56 నెలల నుంచీ విధ్వంసకర పాలన సాగిస్తున్న జగన్ రెడ్డి అవినీతిపరు లు, అసమర్థులు, నేరస్తుల్ని పెంచి పోషిస్తున్నాడని, వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎటు చూసినా విధ్వంసాలు, విద్వేషాలు, వైఫల్యాలు తప్ప, భూతద్దంలో వెతికినా కూడా ఎక్కడా ఒక మంచిపని కానీ, విజయం కానీ కనిపించవని, భస్మాసురుడి లా జగన్ రెడ్డి మొత్తం రాష్ట్రాన్నే విధ్వంసం చేశాడని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజ రాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా రాబోయే 100 రోజుల్లో నిర్విరామంగా టీడీపీ కార్యక్రమాలు నిర్వహిస్తారు. 100రోజుల్లో రాష్ట్రంలో ఎన్నికలు రానున్నాయి. చివరిదశకు చేరిన జగన్ రెడ్డి దుర్మార్గపు పాలనకు ముగింపు పలకడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఈ 100రోజుల్లో ఈ ప్రభుత్వం, జగన్ రెడ్డి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావడానికి టీడీపీ నిర్విరామంగా కార్యక్రమాలు చేపట్టనుంది. టీడీపీ చేపట్టబోయే కార్యక్రమాల్లో ముందుగా మంగళగిరి లోని పార్టీ జాతీయ కార్యాలయం సమీపంలోని కన్వెన్షన్ సెంటర్లో పంచాయతీ రాజ్ వర్క్ షాపు నిర్వహించబోతున్నా. రాష్ట్రంలోని అన్ని గ్రామాల పంచాయతీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు ఆహ్వానం పంపించాం. వారందరి సమక్షంలో ఈ ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను ఏవిధంగా నిర్వీర్యం చేసిందో, జగన్ రెడ్డి ఏ విధంగా పల్లెల్ని నాశన ంచేస్తాడో తెలియచేస్తాం. తాము చెప్పే అంశాలను స్థానిక ఎన్నికల్లో గెలిచిన ప్రజాప్రతినిధులు ప్రజలకు తెలియచేస్తే, ఈ ప్రభుత్వానికి కాలం చెల్లినట్టే. అలానే టీడీపీ ప్రభుత్వ రాగానే పంచాయతీల బలోపేతానికి, పునర్వైభవానికి ఎలాంటి చర్యలు తీసుకుంటామో, ఏ విధమైన కార్యాచరణ అమలుచేస్తామో కూడా ఈ వర్క్ షాపులో తెలియచేస్తామని అచ్చెన్నాయుడు తెలిపారు. జగన్ రెడ్డి తన పాలనలో బీసీ లను దారుణంగా వంచించాడని అచ్చెన్నాయుడు ఆరోపించారు. వారిపై తప్పుడు కేసులు పెట్టి, చిత్రహింసలకు గురిచేయించాడు. తన దుర్మార్గాలు ప్రశ్నించిన బీసీలను దారుణంగా చంపించాడు. 4 సంవత్సరాల 7 నెలలుగా ఈ ముఖ్యమంత్రి బీసీలపై దమనకాండ సాగిస్తున్నాడు. బీసీలుగా పుట్టడమే తప్పు అన్నట్టు వారిపై తన పైశాచికత్వం ప్రదర్శిస్తున్నాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లకు 10శాతం కోత పెట్టాడు. 16వేలకు పైగా పదవుల్ని బీసీలకు దక్కకుండా చేశాడు. ఉత్తుత్తి కార్పొరేషన్లు పెట్టి బీసీలను ఉద్ధరిస్తున్నట్టు కల్లబొల్లి మాటలు చెబుతున్నాడని మండిపడ్డారు. బీసీ మంత్రుల్ని ఉత్సవవిగ్రహాల కంటే దారుణంగా తయారుచేశాడు. ఇవన్నీ అందరికీ అర్థమయ్యేలా తెలియచేయడానికి టీడీపీ ఆధ్వర్యంలో 'జయహో బీసీ' కార్యక్రమాన్ని 4వ తేదీన మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో టీడీపీ అధినేత చంద్ర బాబునాయుడు ప్రారంభించబోతున్నారు. 4వ తేదీ నుంచి ప్రతి నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో కార్యక్రమం జరుగు తుంది. అలానే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి బీసీ ఇంటి తలుపు తట్టేలా 'జయహో బీసీ' దిగ్విజయంగా కొనసాగు తుందని తెలిపారు. 5వ తేదీ నుంచి టీడీపీ అధినేత చంద్రబాబునా యుడు ప్రజల్లోకి వెళ్లనున్నారు. ప్రజా చైతన్యమే లక్ష్యంగా ఆయన పలు కార్యక్రమాలు చేపట్టనున్నారు. దానిలో భాగంగా 5వ తేదీన 'రా..కదలిరా' పేరుతో కొత్త కార్యక్రమంతో ప్రజల్లోకి వెళ్లనున్నారు. 5వ తేదీన ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గంలో తొలి సభ జరగనుంది. 5వ తేదీ నుంచి 29వ తేదీవరకు 22 పార్లమెంట్ నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించబోతున్నాం. రోజుకి 2 పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగే సభల్లో చంద్రబాబు పాల్గొంటారు. ప్రతిసభకు లక్షలాది ప్రజలు తరలివచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేశాం. ఏపీ ఒక నూతన నవోదయం చూసేందుకు టీడీపీ-జనసేన పార్టీలు కలిసి ముందుకు సాగుతున్నాయి. రెండుపార్టీల కలయి కను, అవి నిర్వహించే కార్యక్రమాలను ప్రజలు అమితంగా ఆదరిస్తున్నారని అచ్చెన్నాయుడు తెలి?పుర. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా భారీ బహిరంగ సభల వివరాలు...

5వ తేదీన : ఒంగోలు పార్లమెంట్ పరిధిలోని కనిగిరిలో..

6వ తేదీన : విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు, నరసాపురం పార్లమెంట్ పరిధిలోని ఆచంట. 9వ తేదీన : తిరుపతి పార్లమెంట్ పరిధిలోని వెంకటగిరి, నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఆళ్లగడ్డ.

10వ తేదీన : విజయనగరం పార్లమెంట్ పరిధిలోని బొబ్బిలిలో, కాకినాడ పార్లమెంట్ పరిధిలోని తుని.

18వ తేదీన : తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారి వర్ధంతిని మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని గుడివాడ లో భారీ స్థాయిలో సభ నిర్వహించనున్నాం

19వ తేదీన : చిత్తూరు పార్లెమెంట్ పరిధిలోని జీడీ నెల్లూరు, కడప పార్లమెంట్ పరిధిలోని కమలాపురం

20వ తేదీన : అరకు పార్లమెంట్ పరిధిలోని అరకులో, అమలాపురం పార్లమెంట్ పరిధిలోని మండపేట.

24న : రాజంపేట పార్లమెంట్ పరిధిలోని పీలేరు, అనంతపురం పార్లమెంట్ పరిధిలోని ఉవరకొండ.

25న : నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని కొవ్వూరు, కర్నూలు పార్లమెంట్ పరిధిలోని పత్తికొండ అసెంబ్లీలో.

27న : రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని గోపాల పురం, గుంటూరు పార్లమెంట్ లోని పొన్నూరు అసెంబ్లీలో.

28న : అనకాపల్లి పార్లమెంట్ పరిధిలోని మాడుగుల, శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని టెక్కలిలో..

29 వ తేదీన : ఏలూరు పార్లమెంట్ పరిధిలోని ఉంగుటూరు, బాపట్ల పార్లమెంట్ చీరాల నియోజకవర్గంలో భారీ బహిరంగ సభలు నిర్వహించబోతున్నాం. టీడీపీ ? జనసేన కలిసే సభల్ని నిర్వహిస్తున్నాయి. చంద్రబాబుతో పాటు, పవన్ కల్యాణ్ కూడా కొన్ని సభలకు హాజరవుతారు. తెలుగుదేశంలో చేరడానికి చాలామంది అధికారపార్టీ నేతలు సిద్ధంగా ఉన్నారు. కానీ తామే ఆచితూచి వ్యవహరిస్తున్నాం. పార్టీలో చేరికలకు సంబంధించి రెండు కమిటీలు వేశాం. కమిటీల అభిప్రాయాలు, అధినాయకుడి నిర్ణయమే అంతిమం. పార్టీ నేతలతో సంప్రదించాకే కొత్తవారి చేరికపై స్పష్టమైన నిర్ణయానికి వస్తాం. ఒక వారంలో తెలుగుదేశంలో చేరేఇతర పార్టీలనేతలపై ఒక స్పష్టత వస్తుంది. సొంత పార్టీ నాయకులకే ఈ ముఖ్య మంత్రిపై విశ్వాసం లేదు. ఈ రోజో, రేపో తనపార్టీ అభ్యర్థుల జాబితా విడుదల చేస్తున్నానన్నాడు.. మరలా పిల్లిలా వెనకడుగు వేశాడని ఎద్దేవా చేశారు. టీ.ఎన్.టీ.యూ.సీ విభాగం తర్వలోనే బస్సుయాత్ర చేపట్టనుంది. దానికి సంబంధించిన పోస్టర్ ను ఇప్పుడు ఆవిష్కరిస్తున్నాం. టీ.ఎన్.టీ.యూ.సీ నేతలు అన్నిరంగాల కార్మికులతో మాట్లాడి, టీడీపీ ప్రభుత్వంలో కార్మికులకు జరిగిన మేలు..ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి చేసిన మోసాల్ని వివరిస్తారు." అని అచ్చెన్నాయుడు తెలిపారు.

# వారసులు...కొత్త ముఖాలు

విజయవాడ, జనవరి 3: వైసీపీలో వారసులకు ఇన్ఛార్జిల పోస్టులు దక్కాయి. ఇదీ ఓవరాల్గా వైసీపీ సెకండ్ లిస్ట్ సారాంశం!. రెండో జాబితాలో 27 నియోజకవర్గాలకు కొత్త ఇన్ఛార్జ్లను ప్రకటిస్తే అందులో 16 కొత్త ముఖాలు కనిపించాయ్!. వీళ్లల్లో ఐదారుగురు సిట్టింగ్ ఎమ్మెల్యేల వారసులు ఉన్నారు. తిరుపతి సిట్టింగ్ ఎమ్మెల్యే భూమన కరుణాకర్రెడ్డి స్థానంలో అతని కుమారుడు అభినయ్రెడ్డిని ఇన్ఛార్జ్గా ప్రకటించింది. అలాగే, చంద్రగిరిలో చెవిరెడ్డి భాస్కర్రెడ్డి స్థానంలో ఆయన కుమారుడు మోహిత్రెడ్డికి, గుంటూరు ఈస్ట్లో షేక్ ముస్తఫా ప్లేస్లో అతని కుమార్తె షేక్ నూరి ఫాతిమాకు, మచిలీపట్నంలో పేర్ని నాని కుమారుడు పేర్ని కృష్ణమూర్తి అలియాస్ కిట్టుకి, రామచంద్రపురంలో పిల్లి సుభాష్ కుమారుడు పిల్లి సూర్యప్రకాష్కు, పోలవరంలో తెల్లం బాలరాజుకు బదులుగా అతని భార్య తెల్లం రాజ్యలక్ష్మికి ఇన్ఛార్జ్ బాధ్యతలు అప్పగించింది వైసీపీ. ఈ ఆరుగురే కాకుండా మరో పది మంది కొత్తవాళ్లు ఉన్నారు. హిందూపురం పార్లమెంట్ స్థానానికి జె.శాంతను ఇన్ఛార్జ్గా ప్రకటించారు. అలాగే, రాజాం, అనకాపల్లి, పి.గన్నవరం, జగ్గంపేట, కదిరి, యర్రగొండపాలెం, ఎమ్మిగనూరు, పాడేరు, విజయవాడ వెస్ట్ నియోజకవర్గాల్లో కొత్త ముఖాలను తెరపైకి తెచ్చింది వైసీపీ.

వారసులు..

తిరుపతి ? భూమన అభినయ్రెడ్డి (భూమన కరుణాకర్రెడ్డి కుమారుడు)

చంద్రగిరి ? చెవిరెడ్డి మోహిత్రెడ్డి (చెవిరెడ్డి భాస్కర్రెడ్డి కుమారుడు)

గుంటూరు ఈస్ట్ ? షేక్ నూరి ఫాతిమా (షేక్ ముస్తఫా కూతురు)

మచిలీపట్నం ? పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) (పేర్ని నాని కుమారుడు)

రామచంద్రపురం ? పిల్లి సూర్యప్రకాష్ (పిల్లి సుభాష్ కుమారుడు)

పోలవరం ? తెల్లం రాజ్యలక్ష్మి (తెల్లం బాలరాజు సతీమణి)

కొత్త ముఖాలు

జె.శాంత ? హిందూపురం పార్లమెంట్

తాలె రాజేష్ ? రాజాం

మలసాల భరత్ ? అనకాపల్లి

విప్పర్తి వేణుగోపాల్ ? పి.గన్నవరం

తోట నరసింహం ? జగ్గంపేట

మక్బూల్ అహ్మద్ ? కదిరి

తాటిపర్తి చంద్రశేఖర్ ? యర్రగొండపాలెం

మాచాని వెంకటేష్ ? ఎమ్మిగనూరు


ఎం.విశ్వేశ్వరరాజు ? పాడేరు

షేక్ ఆసిఫ్ ? విజయవాడ వెస్ట్

175 నియోజకవర్గాల్లో గెలుపే లక్ష్యంగా ఇన్ఛార్జ్ల నియామకం జరుగుతోందని మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ప్రజాదరణ, సమర్థత, వైసీపీ నాయకత్వంపై ఉండే నమ్మకం.. ఇవన్నీ చూశాకే ఎంపిక చేస్తున్నట్టు చెప్పుకొచ్చారుసెకండ్ లిస్ట్ను గమనిస్తే, అత్యధికంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 7చోట్ల మార్పులు జరిగాయ్.

ఆ తర్వాత ఉమ్మడి విశాఖ, అనంతపురం జిల్లాల్లో ఐదేసి చొప్పున ఛేంజెస్ చేసింది వైసీపీ. ఇక, ఉమ్మడి కృష్ణాజిల్లాలో మూడు చోట్ల, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు చోట్ల మార్పులు జరిగాయ్. అలాగే, శ్రీకాళం, ప్రకాశం, కర్నూలు, గుం టూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఒక్కొక్కటి చొప్పున ఇన్ఛార్జ్లను మార్చింది.

## వైద్య చికిత్సల విషయంలో అందోళన వద్దు: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కృపా అనే యువతికి మెరుగైన వైద్యం అందించేలా సహకరించాలని కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరావు(నాని)కి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక రాజేంద్రనగర్లోని కొడాలి నాని స్వగృహం వద్ద గాయపడిన యువతికి సహాయం అందిచాలని కోరడంతో అసుపత్రి సూపరిండెంటెంట్ ఇందిరాదేవికి ఫోన్ చేసి గాయపడిన యువతికు అందిస్తున్న చికిత్సల వివరాలు అడిగి తెలుసుకుని అవసరమనుకుంటే మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం ఉన్నత హాస్పిటల్స్ కు రిఫర్ చేయాలని కోరారు అనంతర అయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 25 లక్షలకు పెంచిన దృష్ట్యా వైద్య చికిత్సలు విషయమై ఆందోళన చెందనవసరం లేదన్నారు. అవగాహన లేమితో కొన్నిచోట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు సిఎం జగన్ నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలను విజయవంతంగా అమలు చేస్తుందన్నారు. అనంతరం పలు ప్రజా సమస్యలపై పట్టణ వైసిపి అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు పాల్గొన్నారు

# ప్రేమ.. గ్యాంగ్ రేప్

## విచారణ వేగవంతం చేసిన దిశా పోలీసులు

విశాఖపట్టణం, జనవరి 3, ప్రజాపాలన ప్రతినిధి :బాలికపై అత్యాచారం కేసులో దర్యాప్తు వేగవంతం చేశారు దిశ పోలీసులు. పోక్సో కేసు నమోదు చేసి ఇప్పటికే 11 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. 11 మంది నిందితులకు.. ఈ నెల 12 వరకు రిమాండ్ విధించింది కోర్ట్. మరోవైపు ఘటనకు కారణమైన కీలక నిందితులు ఇమ్రాన్, షోయబ్ కోనం? పోలీసు బృందాలు ఝార్ఖండ్ వెళ్లాయి. అటు.. నిందితులకు ఉరే సరంటూ.. మహిళా సంఘాలు ఆందోళన బాటపట్టాయి.. పోలీసులు ప్రకటన ప్రకారం.. ఒడిశా కలహాండి జిల్లా చెందిన ఓ కుటుంబం జీవనోపాధి కోనం విశాఖ వచ్చింది. ఆ కుటుంబంలో పదిహేడేళ్ల బాలిక.. ఓ ఇంట్లో పెంపుడు జంతువుల పనికి కుదిరింది. అయితే.. డిసెంబర్ 17న ఇంటి కి తిరిగి రాకపోయే సరికి ఆరా తీసిన పేరెంట్స్.. ఫోర్త్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. 18న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఆ తరువాతి క్రమంలో బాలిక.. ఒడిశా లోని స్వగ్రామం లో ఉన్నట్టు తెలుసుకున్న పోలీసులు పేరెంట్స్ సహకారంతో విశాఖ తీసుకొచ్చారు. ఆ సమయంలో ఆ బాలిక షాక్ లో ఉంది. ఏమి చెప్పలేకపోతోంది. డిసెంబరు 30వరకు షాక్ లోనే ఉన్న బాలిక.. కోలుకుని తల్లి దండ్రులతో అసలు విషయాన్ని చెప్పింది. తనపై అఘాయిత్యం జరిగినట్టు చెప్పడంతో పేరెంట్స్ తీవ్ర ఆవేదనలోకి వెళ్లిపోయారు. 31న పోలీస్ స్టేషన్ కు వెళ్లిన పేరెంట్స్.. తన కూతురికి జరిగిన అన్యాయంపై పోలీసులకు



తెలిపారు. బాధితురాలితో పోలీసులు మాట్లాడి స్టేట్ మెంట్ తీసుకున్నారు. బాలిక స్టేట్ మెంట్ తో పోలీసులే నిర్ఘాంతపోయారు. ఆమెపై విశాఖలో పలుమార్లు వేర్వేరు ప్రాంతాల్లో అత్యాచారం జరిగినట్టు బాలిక చెప్పడంతో ఆ దిశగా విచారణ ప్రారంభించారు పోలీసులు. దీంతో మిస్సింగ్ మొదలైన కేసు.. నిర్బంధం అత్యాచారం తో పాటు పోక్సో మారింది. బాధిత బాలికను పనిచేసినచోటే మార్బుల్ వర్కర్ గా పనిచేస్తున్న ఇమ్రాన్ .. ప్రేమ పేరుతో ట్రాప్ చేశాడు. ఆ తరువాత ఆమెను మాయమాటలు చెప్పి.. ఓ గదికి తీసుకెళ్లి లోబర్చుకున్నాడు. అంతటితో ఆగకుండా తన స్నేహితుడైన షోయబ్ ను ఉసిగొలపాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆ బాలిక.. ఆర్కే బీచ్ కి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్ళింది. అక్కడ రోధిస్తుండగా.. పర్యాటకులకు ఫోటోలు తీసే ఒక యువకుడు.. ఆమెను చూసాడు. భరోసా కనిపిస్తున్నట్టు మాయమాటలో పెట్టి ఆమెను ఓ గదికి తీసుకెళ్లాడు. అక్కడ గదిలో బంధించి ఆమెపై లైంగిక దాడి చేశాడు. అంతటితో ఆగకుండా మరికొంత మంది బాలికపై అఘాయిత్యానికి పాల్పడ్డారు. వారికి.. మరి కొంతమంది సహకరించారు. ఆ తర్వాత వాళ్ళ చెర నుంచి తప్పించుకున్న తన స్వగ్రామం ఒడిస్సా కలహాండి జిల్లా లోని స్వాగ్రామం కు వెళ్ళిపోయింది. ఈ లోగా బాలిక కనిపించడం లేదని డిసెంబర్ 17న సాయంత్రం పేరెంట్స్ ఫిర్యాదు చేయడం.. 18వ తేదీన ఫోర్త్ టౌన్ పోలీసులు మిస్సింగ్ కేసు కూడా నమోదు చేశారు. బాలిక తన స్వగ్రామంలో ఉన్నట్టు తెలుసుకొని పేరెంట్స్ సహకారంతో విశాఖ తీసుకొచ్చారు కౌన్సెలింగ్ చేసి అప్పగించారు. ఆ తర్వాత కొద్ది రోజులకు అసలు విషయం పేరెంట్స్ గురించి చెప్పడంతో.. బాధితురాలు స్టేట్మెంట్ తీసుకొని పోలీసులు కేసు నమోదు చేశారు. పోక్సో సహా అపహరణ, నిర్బంధం సెక్షన్లను కూడా చేర్చారు. ఫోర్త్ టౌన్ లో నమోదైన కేసును.. దిశ పోలీసులు టేకప్ చేశారు. ప్రభుత్వం కూడా దీనిపై సీరియస్ గా స్పందించింది. మహిళా కమిషన్.. ప్రత్యేక సూచనలు ఇచ్చింది. అందుకు తగ్గడుగానే పోలీసులు ఈ కేసులో స్పీడ్ అప్ పెంచారు. బాధితురాలికి ధైర్యం చెప్పడంతో పాటు.. నిందితుల వేట మొదలుపెట్టారు. ఈ ఘటనపై మహిళా సంఘాల ఆందోళన చేపట్టాయి. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాయి. బాలికపై అత్యాచారం ఫోక్సో కేసులో 11 మంది నిందితులను కోర్టులో హాజరపరిచారు పోలీసులు. ఈనెల 12వ తేదీ వరకు రిమాండ్ విధించింది కోర్టు. 11 మంది నిందితులను సెంట్రల్ జైలుకు తరలించారు. మరో ఇద్దరు స ఇమ్రాన్, షోయబ్ కోసం పోలీసులు జార్ఖండ్లో గాలిస్తున్నారు. అత్యాచార ఘటనపై ఫిర్యాదు వచ్చిన తర్వాత ప్రభుత్వం పోలీసులు సత్వరమే స్పందించడంతో.. 48 గంటల్లోనే.. 13 మంది నిందితులలో 11 మందిని ట్రాక్ చేసి అరెస్టు చేశారు. మరో ఇద్దరిని కూడా పట్టుకొని.. స్పీడు ట్రైలర్ నిర్వహించేలా చేసి నాలుగు నెలల్లో శిక్ష పడేలా చూస్తామని అంటున్నారు పోలీసులు.

